
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBINO813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్



తిరుమల, జులై 27(వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ దంపతులు ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయ కుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈ ఓ వెంకయ్య చౌదరి ప్రధాన కార్యదర్శి కి శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.


సంపుటి : 24 సంచిక : 135 ది.28-07-2025 విజయవాడ సోమవారం పేజీలు : 8 వెల : రూ. 3/-


# కర్మభూమిలో ఎదగండి... జన్మభూమి కోసం నిలవండి

### –తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




సింగపూర్, జులై 27జులై 27(వార్తాప్రభ) : విదేశాల్లో స్థిరపడి...సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి.. గట్టిగా తెలుగులో మాట్లాడితే అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది. ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. నాదెళ్ల సత్య లాంటి వాళ్లు మైక్రో సాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ.. మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు. తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి..అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువ కూడదు. భారతదేశం.. ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పని చేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారత దేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు.. ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం.. పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను." అని సీఎం చెప్పారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం.. గౌరవం. నీతి, నిజాయితీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఆద్యంతం సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూలం

### సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు



సింగపూర్, జులై 27జులై 27(వార్తాప్రభ) : పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు. భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019–24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను 2లో

# స్పేస్‌డే నాటికి సలహాలు పంపండి: ప్రధాని మోదీ



ఢిల్లీ, జులై 27జులై 27(వార్తాప్రభ) : ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్‌డే సందర్భంగా ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. ప్రధాని మోదీ 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం నేడు ప్రసారమైంది. ఈ సందర్భంగా ప్రధాని పలు అంశాలను తన కార్యక్రమంలో ప్రస్తావించారు. "గత కొన్ని వారాలుగా స్పేస్, సైన్స్ రంగాల్లో విజయాల గురించి మనం మాట్లాడుతున్నాం. వ్యోమగామి శుభాంశు శుక్లా భూమిపైకి తిరిగి వచ్చారు. చంద్రయాన్–3 విజయవంతం సమయంలో కూడా దేశంలో ఎంతో ఉత్సాహం నెలకొంది. ఆగస్టు 23న నేషనల్ స్పేస్‌డే. ఈ సందర్భంగా మీరు సలహాలు, సూచనలు నమో యాప్ ద్వారా పంపండి. 1908లో ముజఫర్‌పుర్‌లో ఓ యువకుడిని ఉరితీశారు. ఆ సమయంలో అతడి ముఖంలో భయం లేదు.. ఆత్మవిశ్వాసం ఉంది. అతడి పేరు ఖుదిరామ్ బోస్. వయసు 18 ఏళ్లు. దేశాన్ని కదిలించాడు. అలాంటి చాలా త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకొంటున్నాం. ఆగస్టు నెల ఓ విప్లవ మాసం. ఆగస్టు 15 నాడు మనం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొంటాం. 1905 ఆగస్టు 7వ తేదీన సరికొత్త ఉద్యమం మొదలైంది. స్వదేశీ ఉద్యమం స్థానిక ఉత్పత్తుల్లో మరింత జవసత్వాలను నింపింది. ముఖ్యంగా వస్త్రపరిశ్రమలో ఇది కనిపించింది. దానికి చిహ్నంగానే ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం.వస్త్ర తయారీ రంగం దేశానికి అదనపు బలంగా మారింది. మహారాష్ట్ర నుంచి కవిత ధావ్లె, ఒడిశా నుంచి మయూర్‌భాంజ్, బిహార్ నుంచి నవీన్ కుమార్ చేనేతలో స్ఫూర్తిమంతంగా ఉంటున్నారు. మహారాష్ట్రలో 12 కోటలను ప్రపంచ వారసత్వ సంపదగా యూనెస్కో గుర్తించింది. కొన్నేళ్ల క్రితం రాయగఢ్‌కు వెళ్లాను. అది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అస్సాంలోని కజిరంగా నేషనల్‌పార్క్‌లో గడ్డి భూమి పక్షులకు నిలయం. అక్కడ 40 రకాలు ఉన్నాయి. టెక్నాలజీ బృందాలు వాటి కూతలు, ఏఐ ఆధారంగా లెక్కించాయి. టెక్నాలజీ, సెన్సివిటీ కలిస్తే ప్రతిదీ తేలిక అవుతుంది" అని మోదీ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో 'ప్రత్యేక బహిరంగ విచారణ' చేపట్టనున్న ఎన్.హెచ్.ఆర్.సి

- 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారణ
- రాష్ట్రంలోని మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతినిధులు, సీనియర్ అధికారులతో సమావేశం కానున్న కమిషన్

హైదరాబాద్,జులై 27(వార్తాప్రభ): జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) జూలై 28, 29 తేదీల్లో తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు హైదరాబాద్‌లో రెండు రోజులు పాటు ప్రత్యేక బహిరంగ విచారణ చేపట్టనుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్, సభ్యులు జస్టిస్ (డాక్టర్) విద్యుత్ రంజన్ సారంగి, విజయ భారతి సయాని రేపు, సోమవారం ఉదయం 10 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఫిర్యాదుదారులు, సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో కేసులను విచారించనున్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ప్రధాన కార్యదర్శి భరత్ లాల్, డైరెక్టర్ జనరల్(దర్యాప్తు) ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), జోగిందర్ సింగ్, ఇతర సీనియర్ అధికారులు కూడా దీనికి హాజరుకానున్నారు. విచారణ సందర్భంగా చేపట్టనున్న కేసుల్లో పోలీసుల అధికార దుర్వినియోగం, ప్రభుత్వం ఇచ్చే వివిధ సామాజిక సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను తిరస్కరించడం, జైళ్లలో అక్రమాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల హక్కులు.. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, అక్రమ రవాణా వంటివి ఉన్నాయి. జూలై 29న రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సమావేశం కానుంది. మానవ హక్కులకు సంబంధించిన వివిధ సమస్యలు, మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు త్వరితంగా న్యాయం అందించానికి ఉన్న ప్రాముఖ్యతపై వారికి అవగాహన కల్పించనుంది. సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఇచ్చిన వివిధ సలహలపై రాష్ట్ర ప్రభుత్వం, దాని అనుబంధ సంస్థలు తీసుకున్న క్రియాశీల చర్యలను కూడా కమిషన్ సమీక్షించనుంది. మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రంలోని మానవ హక్కుల సమస్యల గురించి తెలుసుకునేందుకు పౌర సమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల పరిరక్షక (హెచ్‌ఆర్‌డీ) ప్రతినిధులతో భేటీ కానుంది.

### 3 గంటలు రైళ్లు ఆపి.... చెన్నై నుండి స్పెషల్ క్రేన్ తెప్పించి...

# ఉప్పల్ ఆర్వోబీపై గడ్డర్లు బిగించిన రైల్వే అధికారులు

### –ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీ పనులు పూర్తి చేస్తామని రైల్వే శాఖ



హైదరాబాద్,జులై 27(వార్తాప్రభ): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులకు మోక్షం కలిగింది. ఆర్వోబీ పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి చేశారు. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్లు బిగింపు పనులే అత్యంత ముఖ్యమైనవి. ఎందుకంటే ఈ గడ్డర్లు బిగించాలంటే ఆ రైల్వే లేన్ పై వెళ్లే రైళ్ల రాకపోకలను 3 నుండి 6 గంటల పాటు నిలిపివేయాల్సి ఉంది. దీంతోపాటు ఈ గడ్డర్లకు బిగింపుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదు. చెన్నై నుండి తెప్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఆర్వోబీ పనులు గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల రైల్వే శాఖ అధికారులను పిలిపించుకుని ఉప్పల్ ఆర్వోబీ పనుల అంశంపై చర్చించారు. దశాబ్దకాలంగా ఉప్పల్ ఆర్వోబీ పనులు సాగడం లేదు. ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లు మారినా, సీబీఐ విచారణ జరిగినా... ఇంతవరకు ఆ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదు? అసలు సమస్య ఏమిటి? అసెంబ్లీ ఎన్నికల తరువాత ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేస్తామని ఒకసారి, పార్లమెంట్ ఎన్నికల తరువాత పూర్తి చేసి ప్రారంభిస్తామని మరొకసారి రైల్వే శాఖ అధికారులు నాతో చెప్పారు. అదే విషయంపై ప్రజలకు హామీ ఇచ్చాను. అయినా ఇంతవరకు ఆ పనులే పూర్తి కాలేదు. అసలు సమస్య ఏమిటి? నెల రోజుల్లో ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెలలతో తానే దగ్గరుండి ఆర్వోబీని కూల్చివేయిస్తా. ఏం తమాషా చేస్తున్నారా? ప్రజలు ఇబ్బంది పడుతుంటే పట్టింపు లేనట్లు వ్యవహరిస్తారా?"అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై బండి సంజయ్ పలుమార్లు బహిరంగంగానే మాట్లాడారు. ఈ నేపథ్యంలో దిగొచ్చిన రైల్వే శాఖ అధికారులు ఉప్పల్ ఆర్వోబీ 2లో

# ఎన్ఆర్ఐలే ఆంధ్రప్రదేశ బ్రాండ్ అంబాసిడర్లు!

### –సింగపూర్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్



సింగపూర్, జులై 27జులై 27(వార్తాప్రభ) : అయిదేళ్ల వైఎస్సార్ సిపి పాలనలో ఎపి ఎంతలా నాశనమైందో మీకు తెలుసు, పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతోందో మీరంతా చూస్తున్నారు. చంద్రబాబు గారి పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి. మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారం చేసి పెట్టుబడులు రాబడదామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఎపిఎన్ఆర్‌టి ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేష్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్నారైలే మా బ్రాండ్ అంబాసిడర్లు రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐ లంతా భాగస్వాములు కావాలి. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మన దేశానికి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో సింగపూర్ నుంచే అధికశాతం ఉంటాయి. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం 81.04 బిలియన్ల విదేశీ ప్రత్యక్ష పెట్టబడులు వస్తే, అందులో సింగపూర్ నుంచే దాదాపు 14.94 బిలియన్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం ఎఫ్‌డిఐలలో సింగపూర్ నుండి 19శాతం 2లో

## అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో అక్రమాలు.. బాధ్యులపై చర్యలకు మంత్రి ఆదేశం



అమరావతి జులై 27జులై 27(వార్తాప్రభ) : అనకాపల్లిలోని ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రిలో 2020లో జరిగిన అక్రమాలకు సంబంధించి 22 మంది డాక్టర్లు, నర్సులపై విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆ ఏడాది ఫిబ్రవరిలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టగా అవినీతి బయటపడింది. ఆ కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న మంత్రి సత్యకుమార్.. చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో ఇన్‌పేషంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని సరిగా చూపించకపోవడం, అవినీతి, పాలనా వైఫల్యాలు, పర్యవేక్షణ లోపాలు ఉన్నట్లు ఏసీబీ తమ నివేదికలో పేర్కొంది. దీంతో డీసీహెచ్‌ఎస్‌తోపాటు మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై తక్షణమే విచారణ చేపట్టాలని, ఏసీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

## కొత్త పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూలం

ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఉప్పల్ ఆర్వోబీపై గడ్డర్లు బిగించిన రైల్వే అధికారులు

పనుల్లో గడ్డర్ల బిగింపు అత్యంత కీలకఘట్టమని చెప్పాను. రైల్వేలను 3 గంటలపాటు నిలిపివేసి ఆ రైల్వే లేన్ పై గడ్డర్లను బిగించాల్సి ఉందన్నారు. అందుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదని చెన్నై నుండి తెప్పించాల్సి ఉందని తెలిపారు. వెంటనే రైల్వే జీఎం, ఏజీఎంతో మాట్లాడిన కేంద్ర మంత్రి తక్షణమే చెన్నైయ్ నుండి క్రేన్ తెప్పించి రైళ్లను ఆపి యుద్ధ ప్రాతిపదికన గడ్డర్లను బిగించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రైల్వే అధికారులు ఈరోజు ఉదయం చెన్నై నుండి క్రేన్ తెప్పించారు. దాదాపు మూడున్నర గంటలపాటు జమ్మికుంట ఉప్పల్ వైపు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. చెన్నై నుండి తెప్పించిన క్రేన్ తోపాటు అందుబాటులో ఉన్న మరో క్రేన్ సాయంతో గడ్డర్లను బిగింపు పనులు ప్రారంభించారు. మరికొద్దిసేపట్లో ఈ పనులు పూర్తి కానున్నాయి. ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కీలక ఘట్టం ముగిసినందున మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలాఖరులోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

## ఎన్ఆర్ఐలే ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లు!

ఉన్నాయి. ఈ పెట్టుబడుల్లో అధికశాతం ఏపీకి వస్తే మన రాష్ట్రం మరో సింగపూర్ అవుతుంది. సింగపూర్, మలేషియా, థాయిలాండ్, వియత్నాం, ఫిలిప్పీన్స్, హాంకాంగ్, ఇండోనేషియా, జకార్తా ,బాలిలో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు మేమున్నాం. ఎపిఎన్ఆర్ టి ద్వారా మీ సమస్యలు పరిష్కరించడంతో పాటు మన తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి మేము పనిచేస్తున్నాం. ఇకడ ఉద్యోగులుగా ఉన్న మీలో చాలా మంది మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యాజమానులుగా మారడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. మీరు స్టార్టప్ లు పెట్టాలన్నా, పరిశ్రమలు పెట్టాలన్నా ఈడిబి సేవలు ఉపయోగించుకోండి. మన రాష్ట్రం మీకు సాదర స్వాగతం పలుకుతోంది. కష్టపడి చదువుకొని విదేశాల్లో సెటిల్ అయ్యారు. ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తూ తెలుగువారు సత్తా చాటుతున్నారు. మనిషి సింగపూర్ లో, మలేషియాలో ఉన్నా... మీ మనసంతా ఎప్పుడూ మన రాష్ట్రం పైనే ఉంటుంది. రాష్ట్రం పై మీకు ఎంత ప్రేమ ఉందో గత ఎన్నికల్లో చూసాను. రాష్ట్రం లో సైకో పాలన పోవాలని ప్రపంచంలో ఉన్న తెలుగు వారంతా ఏకమయ్యారు.

## ఘనంగా తుమ్మల పుట్టినరోజు వేడుకలు



కంకిపాడు జూలై 27 (వార్తా ప్రభ, ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్( బుడ్డి) పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుడ్డి యువసేన అధ్యక్షులు కొప్పరాజు సురేష్ ఆధ్వర్యంలో కంకిపాడు విజయలక్ష్మి థియేటర్ వద్ద తుమ్మల చంద్రశేఖర్ ను గజమాలతో సన్మానించి కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మూడు సింహాల సెంటర్లో జనసేన ప్రతినిధులు ఆధ్వర్యంలో, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తుమ్మల చంద్రశేఖర్ చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ నారాయణస్వామికి ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



గుంటూరు, జులై 27(వార్తాప్రభ) : పెదకాకాని పోలీస్ స్టేషన్ ఎస్‌ఎచ్ గా సేవలందిస్తున్న సీఐ టీపీ నారాయణస్వామి పలు కేసుల్లో సమగ్ర దర్యాప్తు జరిపి, కీలక ఆధారాలు సేకరించినందుకు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు..

## కేతనకొండ గ్రామ వైకాపా అధ్యక్షులు గా మొగులూరి రవి



ఇబ్రహీంపట్నం, జూలై 27(వార్తా ప్రభ ప్రతినిధి): కేతనకొండ గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు గా మొగులూరి రవి నియామకం అయ్యారు. ఉప అధ్యక్షులు సయ్యద్ జానీ,దొక్క సుబ్బారావు,చిన్నస్వామి నియామకమయ్యారు. ఆదివారం నాడు మైలవరం నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన గ్రామ పార్టీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షులు రెంటపల్లి నాగరాజు,సర్పంచ్ నళిని ఆశాలత, ఎంపీటీసీ సభ్యులు పులి సువర్ణరాజు, మండల కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగూల్ మీరా,మండల సినీయర్ నాయకులు గరికపాటి రాంబాబు,మెడపాటి నాగిరెడ్డి, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటాం

### - ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నంద్యాల జిల్లా మహాసభ లో ఏపీజేయు రాష్ట్ర అధ్యక్షులు కాకమాను వెంకట వేణు

నంద్యాల, జులై 27(వార్తాప్రభ): జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటామని, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకమాను వెంకట వేణు అన్నారు, గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందవరం శ్రీనివాసులు, సీఎం నాగేంద్ర నేతృత్వంలో ఏపీజేయు జిల్లా మహాసభ నిర్వహించారు. ఆదివారం నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నిశాంత్ భవన్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా అధ్యక్షుడు కాకమాను వెంకట వేణు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఏ యూనియన్ అయినా సరే తమ స్వలాభం కోసం పనిచేయకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడాలని, కొన్ని పెద్ద సంఘాలు అని చెప్పుకుంటున్న యూనియన్లు వాళ్ళ స్వలాభమే చూసుకుంటున్నారన్నారు. నంద్యాలలో ప్రెస్ క్లబ్ కోసం విజ్ఞప్తులు చేశామని, ప్రెస్ క్లబ్ కోసం తమ యూనియన్ ద్వారా అన్ని రకాలుగా విజ్ఞప్తులు చేసి సాధించుకుంటామని తెలిపారు. జర్నలిస్టులు నేడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, భీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం నంద్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు,

**నంద్యాల జిల్లా నూతన కార్యవర్గం**

గౌరవాధ్యక్షులుగా నరసింహమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులుగా నందవరం శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీఎం నాగేంద్ర, కోశాధికారిగా అబ్దుల్ మజీద్, జిల్లా ఉపాధ్యక్షులుగా మరియాదాస్, చిర్రబోయిన రామన్న, మిద్దె చార్లెస్, కార్యదర్శులుగా టి శివ శంకర్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి గా షేక్ మౌలాలి, హాజీ సలాం, అబ్దుల్ హమీద్, తిమ్మప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా అబ్దుల్ కరీం, సభ్యులుగా బాల మద్దిలేటి, జాకోబ్, మహేష్, సి శ్రీనివాసులు, ఎం శ్రీనివాసులు, బోధనం శ్రీనివాసులు, ఏ సి హెచ్ వెంకటేశ్వర్లు గా కమిటీని ప్రకటించారు.

**జర్నలిస్టుల సమావేశానికి రావడం ఎంతో సంతోషంగా ఉంది: కత్తి శ్రావణి రెడ్డి**

జర్నలిస్టులో సమావేశానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆళ్లగడ్డ టిడిపి







నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి అన్నారు, జర్నలిస్టులో ఎంతో ఆప్యాయతగా నన్ను గౌరవించి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు నేను చాలా గర్వపడుతున్నానని అన్నారు, జర్నలిస్టులు అంటే సమాజంలో నాలుగో స్తంభంగా పిలుస్తారని, కాబట్టి ఏ జర్నలిస్టుకైనా ఎటువంటి ఆపద వచ్చిన మా దృష్టికి తెస్తే ఖచ్చితంగా వారికి మా సహాయ సహకారాలు ఉంటుందని ఈ సందర్భంగా కత్తి శ్రావణి తెలిపారు.

**ఏపీజేయు జిల్లా మహాసభ విజయవంతం**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా మహాసభ విజయవంతమైంది, ఆదివారం రెవిన్యూ నిశాంత్ భవన్ లో జరిగిన జిల్లా మహాసభకు నంద్యాల జిల్లా నుండి జర్నలిస్టుల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ మాసభకు సీనియర్ పాత్రికేయులకు, యువ పాత్రికేయులకు మహాసభ కు వచ్చిన పాత్రికేయ మిత్రులందరికీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి శాలువా, ఏపీజేయు షీల్డ్, పూల బొకేతో ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించి సభను విజయవంతం చేశారు,

**ప్రతి ఒక్క పాత్రికేయుని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పనిచేస్తాం**

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పనిచేస్తాంమని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని.. వారి భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తామని ఏపీజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు: నందవరం శ్రీనివాసులు, సీఎం నాగేంద్ర అన్నారు. ఆదివారం నంద్యాలలో నరసింహమూర్తి అధ్యక్షతన జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో జర్నలిస్టుల వైద్యం, పిల్లల విద్య, ఇతర సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యల సాధనం కోసం కేబినెట్లో జీఓ తీసుకొచ్చే విధంగా యూనియన్ పని చేస్తుందన్నారు. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక యూనియన్ ఏపీజేయు అన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

### -గంగినేనిపాలెంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు



జి.కొండూరు జులై 27(వార్తాప్రభ) :పక్షపాతం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.జి.కొండూరు మండలంలోని గంగినేనిపాలెం గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వర్తింపు గురించి లబ్ధిదారులను ప్రశ్నించారు. ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పించారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ అమలు, అన్న క్యాంటీన్లతో 5 రూపాయలకే నాణ్యమైన భోజనం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో ఎన్నికల హామీలను కూటమి సర్కారు నిలబెట్టుకుంటుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీని మరింత నరకప్రాయం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నాడు

### -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





జి.కొండూరు జులై 27(వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుంటే గత ప్రభుత్వంలో ఏపీని అధోగతి పాలు చేయటమే కాకుండా ఇంకా నరకప్రాయం చేసేందుకు జగన్మోహన్ రెడ్డి చూస్తున్నాడని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.జి.కొండూరు మండలంలోని గంగినేనిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు.గంగినేనిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ



ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని నూతన త్రిసభ్య కమిటీని అభినందించారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు.త్రిసభ్య కమిటీ చైర్మన్ మంగలంపాటి వెంకటేశ్వరరావు సభ్యులుగా మల్లెబోయిన సాంబయ్య ,యర్రబోలు నెహ్రూ ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా పవన్ కళ్యాణ్ కూడా తోడు కాబట్టే కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు.యువత రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది.తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబెట్టారని, అంతేకాకుండా పింఛన్ పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారు.అప్పట్లో 35 రూపాయలు చొప్పున పింఛన్ అందజేస్తుండగా అది అంచెలంచెలుగా పెరిగి నేడు రూ.4 వేలకు చేరుకుందని తెలిపారు.సుమారు 2,000 మంది ఓటర్లు ఉన్న గంగినేని గ్రామంలో 670 మందికి వివిధ రకాల పింఛన్లు అందజేస్తున్నామన్నారు. .కొండూరు నుంచి గంగినేనిపాలెం రహదారి అభివృద్ధి కి సంబంధించి మిగిలిన 15 శాతం పనులను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.మైలవరం-చంద్రాల రహదారి, కందులపాడు-గణపవరం రహదారి అభివృద్ధి పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిలకడగా వరద ప్రవాహం.. ప్రజలు భయపడొద్దు

### అధికారులు అప్రమంతంగా ఉన్నారు : తహసీల్దార్ వెంకటేశ్వర్లు



ఇబ్రహీంపట్నం, జూలై 26(వార్తా ప్రభ ప్రతినిధి) : కృష్ణానది, బుడమేరులో వరద ప్రవాహం నిలకడగా ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. కొన్ని రోజుల నుంచి వర్షాలు కురవడంతో ప్రజలను భయపెట్టే విధంగా అసత్య వార్తలు వస్తున్నాయన్నారు. వరద ప్రవాహంతో ఎలాంటి ఇబ్బంది లేదని, ఇబ్బందికర పరిస్థితులు ఉంటే ప్రజలకు ముందే తెలియజేసి అప్రమత్తం చేస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినా వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా మండల, డివిజన్, కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి అన్ని నంబర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు. అందరూ కలిసి రాబోయే వర్షాలు, వరదల నుంచి బయటపడదామన్నారు.

## కొండలమ్మను దర్శించుకున్న జిల్లా జడ్జి....



గుడ్లవల్లేరు జులై 27(వార్తాప్రభ): వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక ఆదివారం దర్శించు కున్నారు. ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి అమ్మవారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆమె పేరిట అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలను ఒనరించారు.

## నిరు పేదలకు డాక్టర్ బాబు సేవలు ఎనలేనివి...



గుడ్లవల్లేరు జులై 27(వార్తాప్రభ): నిరు పేదలకు ఇంటింటికీ అన్నదాన క్యారేజీలను అందించి సేవలు చేయటంలో గుడివాడ ఏఎంసీ మాజీ చైర్మన్ దివంగత కొసరాజు వెంకటాద్రి చౌదరి(డాక్టర్ బాబు) సేవలు ఎనలేని వని గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు కొనియాడారు. డాక్టర్ బాబు జయంతి వేడుకలను ఆదివారం గుడ్లవల్లేరులో కూచికాయలపూడి మాజీ సర్పంచి, కొసరాజు సేవా సమితి అధినేత కొడాలి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు విగ్రహానికి వల్లభనేనితో పాటు మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొసరాజు అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి, మాజీ జెడ్పీటీసీ జంగం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయం ప్రారంభించిన పార్టీ అధ్యక్షులు పులపాక



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట : స్థానిక మండలం లోని తాతకుంట్ల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పులపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తొలి టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. సీనియర్ టిడిపి నాయకులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, మారేమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర, తెలుగు యువత నాయకులు గంట రాజేష్, ధమాలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్.ఐ. అర్జున్



పెనుగంచిప్రోలు, జులై 27( వార్త ప్రభ ) పెనుగంచిప్రోలు మండలం లో గల రౌడీలు.. క్రైమ్ అనుమానితులు... మరియు చెడు ప్రవర్తన కలిగిన వారందరిని పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి.. మంచి నడవడిక కలిగి ఉండాలని..ఎస్ ఐ అర్జున్ వారికి. కౌన్సీ లింగ్ ఇచ్చి పంపిన్నారు.

## సూదిమల్ల ఆకస్మిక మరణం



కంకిపాడు జూలై 27 (వార్తా ప్రభ, ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జగన్నాథపురం గ్రామానికి చెందిన సూదిమల్ల రవీంద్ర ప్రసాద్ శనివారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. ఈనెల 6వ తేదీన పొలం కు వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనం పైనుంచి స్కిడ్ అయి పడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. క్యాపిటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటూ ఉండగా శనివారం సుమారు 8 గంటల సమయంలో విపరీతమైన జ్వరం రావడం కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లే వైద్య పరీక్షలు అందించే లోపు మరణించినాడు. చాతిలో నొప్పి వల్ల మరణించాడని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు తరలించారు. సూదిమల్ల రవీంద్ర మరణ వార్త విన్న స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ, ఎమ్మెల్సీ వైవిపి రాజేంద్రప్రసాద్ భౌతికయానికి నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ర్యాలీగా ఉయ్యూరు నుంచి తన స్వగ్రామం తీసుకువచ్చారు. జనసేన, బిజెపి, వైసిపి, సిపిఎం నాయకులు ఆయన మృద్దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఉదయం నుంచి అంతిమయాత్ర వరకు కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్ర మరణించాడు అంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాము, ఇది పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు, పార్టీ కష్ట కాలంలో అధికారం వచ్చేవరకు పోరాడారన్నారు. కుటుంబానికి ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.

## తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరం

**షాద్ నగర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, అఖిలభారత యాదవ సంఘం నాయకుడు నడికుడ రఘునాథ్ యాదవ్**



షాద్ నగర్, జూలై 27 (వార్తాప్రభ): షాద్ నగర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరమని, మృతి వార్త తనని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బా.రా.స.నాయకులు షాద్ నగర్ నడికుడ రఘునాథ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కూతురుని కళాశాలకు పంపేందుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ తరహా ఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోవద్దని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన తండ్రి,కూతురు ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపేవారు స్కూలు విద్యార్థులు విద్యార్థులు రైతులు వాహనదా అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## కార్గిల్ అమరవీరులకు నివాళి

విజయవాడ పశ్చిమ, జూలై 26: (వార్తా ప్రభ ప్రతినిధి)



దేశ సంరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకుని శనివారం కె.బి.ఎన్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ భారత వీర సైనికుల ధైర్యసాహసాలు, పట్టుదల, అకుంఠితమైన దేశభక్తిని మనదేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ తమ జీవితాలను దేశం కోసం అర్పించిన వీరజవాన్లు నిజమైన హీరోలని, వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎన్ సి సి కమాండర్ కె.పి.టి విజయభాస్కర్ మాట్లాడుతూ కార్గిల్ దివస్ కేవలం జ్ఞాపకం కాదన్నారు. ఈ రోజు విద్యార్థుల్లో నాయకత్వ నిర్మాణం, స్థితప్రజ్ఞత కలిగించడానికి ప్రేరణ కలిగిస్తుందన్నారు. నివాళి అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు గానం చేసారు. కార్గిల్ యుద్ధ సన్నివేశాల వీడియోలను ప్రదర్శించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులన్నీ వాడపల్లి వైపే

### రోడ్లు విస్తరణకు ప్రణాళికలు - ఏటిగట్టు రోడ్డుకు మోక్షం - వాడపల్లి విశిష్టత -3

అమలాపురం/వాడపల్లి

ఏ ప్రాంతమైన.. ఏ రంగమైన... ఏ పుణ్యక్షేత్రమైనా అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతానికి రవాణా సదుపాయం మెరుగ్గా ఉండాలి. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధికెక్కి దినదినాభివృద్ధి చెందుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రోడ్లు సదుపాయం మరింత మెరుగుపరచడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దశాబ్ద కాలం క్రితమే అప్పటి టిడిపి ప్రభుత్వంలో కాలువపై వంతెన నిర్మించి పంట పొలాల మధ్య నుంచి రహదారి సౌకర్యం కల్పించారు. అయినప్పటికీ విపరీతంగా భక్తుల సంఖ్య పెరగడంతో వారి వాహనాల రాకపోకలకు అనువుగా మోటార్ సైకిళ్ళు, ఆటోలు వెళ్లడానికి వీలుగా మరో రెండు రోడ్లను కొత్తగా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రస్తుతం వస్తున్న భక్తుల వాహనాల సామర్థ్యానికి తగిన రహదారి సదుపాయం ప్రస్తుతానికి లేదనే చెప్పాలి. అందుకనే అనేక సందర్భాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది.వందల కిలోమీటర్ల నుంచి కార్లు, బస్సుల్లో వచ్చే వెంకటేశ్వర స్వామి భక్తులు ట్రాఫిక్ లో చిక్కుకొని ఉండటం బాధాకరమైన విషయమే.





**నాలుగు లైన్లు రోడ్డు గా విస్తరణ**

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ రోడ్లు విస్తరణకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా రావులపాలెం వైపు నుంచి వచ్చే ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు వెళ్లి రావడానికి ఒక్కటే మార్గం ఉంది. సుమారు పది సంవత్సరాల క్రితం కొత్తగా నిర్మించిన ఈ రహదారి ప్రస్తుత వాహనాల తాకిడిని తట్టుకోలేక పోతుంది. అందుకునే 5.5 మీటర్ల వెడల్పులో ఉన్న ఈ రోడ్డును మరో 5.5 మీటర్ల వెడల్పుకు విస్తరించడానికి ప్రణాళిక సిద్ధం చేశారు.అంటే పదకొండు మీటర్ల వెడల్పుతో నాలుగు లైన్లు రోడ్డుగా విస్తరించనున్నారు. అందుకు సంబంధించి ప్రస్తుత రోడ్డుకు తూర్పు వైపున భూ సేకరణ చేపడుతున్నారు. కేవలం వరి పంట సాగుకే అనుకూలంగా ఉండే ఆ ప్రాంతంలో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాక మహర్దశ పట్టింది. అక్కడ భూములు ధరలు విపరీతంగా పెరిగాయి. ఇదంతా వెంకటేశ్వర స్వామి మహత్యం అనే ఆ ప్రాంత రైతులు భావిస్తున్నారు. అందుకనే ఈ రోడ్డు విస్తరణకు అవసరమైన భూమిని ప్రభుత్వం సేకరణ సమయంలో ఇవ్వడానికి రైతులు ముందుకు వస్తున్నారు. అందువల్ల త్వరలోనే భూ సేకరణ చేపట్టి రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేయడానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు ఆలయ డిప్యూటీ ఈవో నల్లం సూర్యచక్రధరరావు చర్యలు చేపడుతున్నారు. అలాగే రాజమహేంద్రవరం,కొవ్వూరు, నిడదవోలు నుండి బొబ్బర్లంక ఆత్రేయపురం,లొల్ల మీదుగా వచ్చే భక్తులకు రోడ్ల సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నారు.

**ఏటి గట్టు రోడ్డుకు మోక్షం**

ఇదిలా ఉండగా ఎంతో ఆహ్లాదకరంగా ఉండే ఏటి గట్టు రోడ్డును కూడా తారు రోడ్డుగా మార్చి మోటార్ సైకిళ్ల రాకపోకలకు అనువుగా మార్చనున్నారు. అలా చేయడం వల్ల రావులపాలెం నుంచి వచ్చే మోటార్ సైకిల్ ఊబలంక సాయిబాబా ఆలయం నుంచి వాడపల్లి సులువుగా చేరుకోవచ్చు. అలాగే రెండో దశలో ఊబలంక నుంచి రావులపాలెం గౌతమి బ్రిడ్జి వరకు ఏటి గట్టు రోడ్డును తారు రోడ్డుగా మారిస్తే భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రతి శనివారం ట్రాఫిక్ ఇబ్బందులతో సతమత అవుతున్న రావులపాలెం ప్రవేశించకుండానే ఈ ఏటి గట్టు మీదుగా మార్చడం వల్ల రాకపోకలు సాగించడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. దూర భారం కూడా తగ్గుతుంది. ప్రస్తుతం జొన్నాడ నుంచి కపిలేశ్వరపురం రోడ్డు రాకపోకలకు ఎంత అనుకూలంగా ఉంటుందో అదే విధంగా రావులపాలెం నుంచి బొబ్బర్లంక వరకు తారు రోడ్డుగా విస్తరిస్తే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో రవాణా సౌకర్యం కలుగుతుంది.అంతేగాక ఓ పక్క గోదావరి మరోపక్క పంట పొలాలు మధ్యలో ఉండే ఈ ఏటి గట్టు ప్రయాణం భక్తులను ఎంతో ఆహ్లాదకరంగా మారుతుంది. అందుకనే ఆ దిశగా ఏటి గట్టు రోడ్డును కూడా దశల వారీగా తారు రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ప్రస్తుతం మెటల్ రోడ్డు కావడం వల్ల దానిపై తారు రోడ్డు నిర్మాణం చేపట్టటం కూడా సులభంగా మారుతుంది.

**అదిరిపోయే స్వాగత ద్వారాలు**

వాడపల్లి వచ్చే భక్తులకు అదిరిపోయే స్వాగత ద్వారాలను నిర్మిస్తున్నారు.రావులపాలెం, బొబ్బర్లంక, లొల్ల లలో ఈ భారీ స్వాగత ద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు. వాటిల్లో రావులపాలెం స్వాగత ద్వారం మరీ పెద్దదిగా నిర్మించడానికి చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. రావులపాలెం నాలుగు లైన్ల జాతీయ రహదారికి తూర్పు వైపున కోనసీమ ముఖ ద్వారాన్ని అద్భుతంగా ఇది వరకే నిర్మించారు. ఇప్పుడు పశ్చిమ వైపున వాడపల్లి వెంకటేశ్వర స్వామి స్వాగత ద్వారం నిర్మాణానికి ఇప్పటికే శంఖుస్థాపన చేసారు. ఈ స్వాగత ద్వారం నిర్మాణం పూర్తయితే రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్ మరింత శోభాయమానంగా మారుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పనులన్నీ 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తి చేయలనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించారు.

# 42 ప్లాట్స్ యజమానులకు సంఘీభావం తెలిపిన వెలంపల్లి శ్రీనివాసరావు

- 42 ప్లాట్స్ యజమానులకు అండగా నిలబడతాం
- కొందరు సంఘవిద్రోహశక్తులు తప్పుడు పత్రాలు సృష్టించుకుని ఈ 42 ప్లాట్లు దోచుకోవాలనుకుంటున్నారు
- సంఘవిద్రోహ శక్తులు పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుంటే అధికార పార్టీప్రజాప్రతినిధులు చూస్తూ ఊరుకోవడం సబబు కాదు
- ఎంపీ ఎమ్మెల్యే ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలి: మాజీ మంత్రి వెలంపల్లి డిమాండ్



విజయవాడ పశ్చిమ జూలై 26 : (వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక భవానిపురం జోజి నగర్ కరెంట్ ఆఫీస్ రోడ్లో గల 42 ప్లాట్ల యజమానులు గత 24 రోజుల నుండి చేస్తున్నటువంటి పోరాటానికి శనివారం మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు నిరసన శిబిరాన్ని సందర్శించారు. ప్లాట్లు యజమానులకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి 42 ప్లాట్ల యజమానులకు ప్రభుత్వ పెద్దలు న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ, వీరి సమస్యని తమరు దృష్టిలో తీసుకొని సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కొందరు సంఘవిద్రోహసక్తులు తప్పుడు పత్రాలు సృష్టించుకుని ఈ 42 ప్లాట్లు దోచేయాలని పన్నాగం పట్టారన్నారు. ఎవరైతే సంఘవిద్రోహు శక్తులు ఉన్నారో వారు ఈ ప్లాట్లు యజమానులను తీవ్రంగా భయాందోళన గురిచేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు వీరికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.ప్లాట్ లకు సంబంధించిన యజమానులు ఎప్పుడు పిలిచినా వారి తరఫున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సంఘవిద్రోహ శక్తులు పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చూస్తూ ఊరుకోవడం సబబు కాదన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ ఈ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బీసీల సమస్యల పరిష్కారానికై ఆగస్టు 18, 19 తేదీల్లో ఢిల్లీలో మహాధర్నా కార్యక్రమం

### ఢిల్లీలో బీసీల మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించిన సంఘం రాష్ట్ర ఇంచార్జి నూకానమ్మ





విజయవాడ పశ్చిమ, జూలై 26: (వార్తా ప్రభ ప్రతినిధి ) బీసీల సమస్యల పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో జాతీయ బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆగస్టు 18, 19 తేదీల్లో న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమం జరుగుతుం దని, ఆ మహా ధర్నాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెయ్యి మంది బీసీ నాయకులు పాల్గొంటారని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఇన్చార్జి వై. నూకానమ్మ చెప్పారు. శనివారం విజయవాడ చిట్టినగర్ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ లను ఆమె బీసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూకాలమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు బీసీ నాయకులుగా తాము కృషి చేశామని చెప్పారు. ఇంకా అనేక సమస్యలు బీసీలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 18, 19 తేదీల్లో జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తమ నాయకులు ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగానే చట్టసభల్లో బీసీలకు కొంత మేర ప్రాధాన్యత పెరిగిందని, అలాగే బీసీ మహిళలకు అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. తమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వరరావు సారధ్యంలో మహా ధర్నా విజయవంతంకై కృషి చేస్తున్నామని చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కనిశెట్టి లక్ష్మణరావు మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారానికై తమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఇప్పటివరకు వేలాది పోరాటాలు చేశారని చెప్పారు. ఆగస్టులో జరిగే మహాధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీసీ నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర లీగల్ సలహాదారు పిళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు దేశవ్యాప్తంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో తామంతా కృషి చేస్తున్నట్లు వివరించారు. సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా ఉండాలని,తమ సమస్యల పరిష్కారానికి ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం విజయవాడ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ బాడిశ రూపేష్ ,ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ తమ్మిన దుర్గారావు, సంఘం విజయవాడ సిటీ యువజన అధ్యక్షులు పీసా అరుణ్ కుమార్, సంఘం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు సత్యాల సతీష్, సంఘం ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జి. లీల తదితరులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభోగంగా తెలుగు తమ్ముళ్ల ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట

స్థానిక మండల మరియు గ్రామ టిడిపి కార్యవర్గాలు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ ( చిన్ని ), తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ రంగ రంగ వైభవంగా జరిగాయి. మండల టిడిపి అధ్యక్షుడు రాయల సుబ్బారావు తో పాటు గ్రామ పార్టీల కార్యవర్గాలు కూడా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), విజయవాడ శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి ఆలయం డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏ కొండూరు మండల నాయకులు రమేష్ రెడ్డి, రెడ్డిగూడెం జిల్లా నాయకులు విజయబాబు మురళీమోహన రెడ్డి మాజీ మండల టిడిపి అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, పుట్రెల టిడిపి గ్రామ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, అక్షర ప్రిన్సిపాల్ ధనుంజయ్ తాతకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు కలగర గరిమెళ్ళ భాస్కరరావు, చెన్నారావు, కొర్లమండ రాజా, ప్రసాద్ ( శ్రీనివాసరావు) కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళ కార్యక్రమం విజయవంతం



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట

స్థానిక మండల కేంద్రంలో శ్రీ శ్రీ పీజీ కళాశాల, కేశినేని ఫౌండేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ), తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, ఆర్డీవో మాధురి,సిఐ గిరిబాబు, ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎస్ ఐ రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) శ్రీశ్రీ కళాశాల డైరెక్టర్లు వెంకట్ ఆర్. పి, పూర్ణ రాజేశ్వరరావు టిడిపి యువ నాయకులు రాయల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## సండే ఆన్ డ్యూటీ అంటున్న హెల్త్ ఉద్యోగులు



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట

నవ్యాంధ్రలో ఎడతెరపని వర్షాల కారణంగా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే లక్ష్యంగా ఆదివారం కూడా హెల్త్ ఉద్యోగులు ఆరోగ్య రక్షణ అవగాహన కార్యక్రమాలను ఇంటింటా నిర్వహిస్తున్నారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు నిరోధించేందుకు మలేరియా డెంగు చికెన్ గున్యా వంటి వ్యాధులు దరి చేరకుండా హెల్త్ ఉద్యోగులు మండల వైద్యాధికారి కే శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రతి ఇంటి ఆడపడుచు కలిసి టైర్లు కొబ్బరి చిప్పలు రాతి తొట్టెలు పల్లపు ప్రదేశాలు తదితరాలలో నీరు నిలవకుండా ఉండే విధంగా చూసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యం మన అందరి లక్ష్యమని వారు తెలియజేశారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ముందుకు పెడుతున్న ఆరోగ్య శాఖ ఆదివారం కూడా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఓ సంధ్య ఏఎన్ఎం సుభద్ర ,ఆశా వర్కర్లు మాధవి శైలజ సుజాత చిన్నమ్మ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన మండల నాయకులు



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట

స్థానిక మండలంలోని చ%శీ%ద్రుపట్ల గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు కిలారి అప్పారావు అనారోగ్యంతో వైద్య చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉండటంతో మండల జడ్పీటీసీ సభ్యులు బిమిరెడ్డి లోకేశ్వరరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాల కొండయ్య పార్టీ సీనియర్ నాయకులు కుటుంబరావు, శిరసాని ప్రకాష్ , సూర్య , బాణావత్ రాము సూరిబాబు , భాణావత్తు రాము తదితరులు పాల్గొన్నారు.

# మద్యం అధిక ధరలకు విక్రయిస్తే షాపుల సీజ్

## -గుంటూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు హెచ్చరిక



మంగళగిరి జులై 27(వార్తాప్రభ): మద్యం అధిక ధరలకు విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని,ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన బార్ అండ్ రెస్టారెంట్ , వైన్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళగిరి ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకటించిందని, అందులో భాగంగా మంగళగిరిలోని వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ యజమానులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. టెక్నాలజీ సాయంతో ఎక్సైజ్ ఐ యాప్ నిఘానేత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపులను మానిటరింగ్ చేస్తామని తెలిపారు. గుంటూరు, పల్నాడు జిల్లాలు అన్ని బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపుల్లో సీసీ కెమెరాలు ఉపయోగిస్తామని, ఎలాంటి అవతవకలు ఉన్నా ఈ ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తుందన్నారు. మద్యం అమ్మకాల్లో ఎటువంటి అవతవకలు జరగకూడదనే ప్రభుత్వం ఈ యాప్ ను ప్రవేశపెట్టిందన్నారు.

# వేముల వెంకట్రావు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం



విజయవాడ పశ్చిమ, జులై 27 (వార్తా ప్రభ ప్రతినిధి) : భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 10 వర్ధంతి కార్యక్రమం శనివారం సాయంత్రం కొత్తపేట వాగుసెంటర్ వద్ద ఉన్న విగ్నేష్ స్టూడియో వద్ద ఏపీజే అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు వేముల వెంకట రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపేట సీఐ చిన కొండలరావు పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపేట సిఐ చిన కొండలరావు మాట్లాడుతూ భారతదేశానికి అబ్దుల్ కలాం ఎనలేని సేవలను అందజేశారని కొనియాడారు. ప్రతియేటా అబ్దుల్ కలాం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలను చేపడుతున్న వేముల వెంకట్రావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు ఎన్.వి. రావు, ఎన్. సూర్యారావు, బిజెపి నాయకులు బి .ఎస్.కే. పట్నాయక్, సీనియర్ జర్నలిస్ట్ శేఖర్ బాబు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు బాబూరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట జులై 27 (వార్తప్రభ) పట్టణం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి స్థానిక వైసిపి నాయకులు తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు, జీవితాంతం దేశ ప్రతిష్టకోసం తపించిన దేశభక్తుడు, భారత మాజీ ప్రథమపౌరుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి నేడు, అబుల్ కలాం ఆజాద్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు డా. ఏపీజే అబ్దుల్ కలాం, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ కీలక పాత్ర పోషించారని, వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత విభాగం అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠం రావు, నియోజవర్గ ఎంప్లాయిస్ విభాగ అధ్యక్షులు దర్శి వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ వాలంటీర్ విభాగ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ భాష, మాజీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, సంపంగి గోపాలకృష్ణ, దేవర శెట్టి వీరాంజనేయులు, మారిశెట్టి అనిల్, ప్రవీణ్, చల్లా ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# "తెలుగు యువత" విక్రం కారు అద్దాలు పగలగొట్టినగుర్తు తెలియని వ్యక్తులు



పెనుగంచిప్రోలు, జులై 27( వార్త ప్రభ) కొద్దిరోజుల కిందటే తన పై కొందరు దాడికి యత్నం చేసినట్లు విక్రం పోలీసులకు వెల్ల డించారు. తాజాగా శుక్రవారం రాత్రి తన ఇంటి ముందు పార్కింగ్ చేసిన కారును గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి, కారు అద్దాలు పగలగొట్టినట్లు శనివారం ఉదయం పరిశీలించినట్లు తెలిపారు. కొద్దిరోజుల కిందట తనను అడ్డగించి దాడికి ప్రయత్నించారని తనపై దాడికి ప్రయత్నించిన వారే కారు అద్దాలు పగలగొట్టి ఉంటారని విక్రమ్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు తనపై దాడులకు పురిగల్పుతున్నారని విక్రమ్ ఆరోపించారు, ఇప్పటికైనా అనవసర దాడులను ప్రోత్సహించవద్దని మనవి చేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం కూడా దీనిపై త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ఎస్ ఐ అర్జున్ ను వివరణ కోరగా విక్రమ్ ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని, త్వరలోనే నిందుతులను అదుపులో కీ తీసుకుంటామని తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ కు రెండు లక్షలు ఖరీదు చేసే వాటర్ ట్యాంకరు విరాళం గా అందచేత



పెనుగంచిప్రోలు, జులై 27( వార్త ప్రభ) పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, కు ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా కొరి సపాడు మండలం రాచపూడి గ్రామస్తులు ఉప్పుటూరి చంద్రశేఖర్,భాగ్యలక్ష్మి దంపతులు,వారి కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు లక్ష్మీ దంపతులు కలిసి సుమారు 2 లక్షల రూపాయలు విలువచేసే వాటర్ ట్యాంకర్ ను శ్రీ అమ్మవారి దేవస్థానము నకు విరాళంగా ఆదివారం ఇచ్చినారు, వారికి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు,ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ ఆలయ కార్య నిర్వహణ అధికారి బిహెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్,సూపర్నెంట్ కే లక్ష్మణ్, ఇన్స్పెక్టర్ నరసింహారావు లు ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు,

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

## ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట జులై 27 (వార్తప్రభ)డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న కలాం విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా కలాం జీవిత మార్గాన్ని స్మరించుకోవడం, యువతకు ఆయన సందేశాలను చేరవేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ డాక్టర్ కలాం సామాన్య కుటుంబంలో జన్మించి, అశేషమైన కృషి, పట్టుదల, విద్యార్జన ద్వారా దేశపు శాస్త్ర, సాంకేతిక రంగాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. ఆయన పర్యావరణం, విద్య, యువత అభివృద్ధి పట్ల చూపిన చిత్తశుద్ధి అసాధారణం. ప్రధానంగా యువతలో కలలు కనడం, వాటిని నిజం చేసుకోవడం అనే నమ్మకాన్ని నూరిపోశారు. ప్రతి విద్యార్థి డాక్టర్ కలాం జీవితాన్ని అధ్యయనం చేయాలి. కలలు కనే సాహసం కలిగి ఉండాలి. వాటిని నిజం చేయడానికి కృషి చేయాలి. అని అన్నారు.భారత దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్న కలాం కలను సాకారం చేయడమే మన బాధ్యత. ఆయన చూపిన మార్గం ద్వారా నడుస్తేనే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'మిస్‌లైల్' ప్రాజెక్ట్, ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం'లపై కలాం భాగస్వామ్యాన్ని, భారత రాష్ట్రపతిగా ఆయన నిర్వహించిన నిస్వార్థమైన సేవలను కూడా గుర్తు చేశారు.అంతేకాకుండా, 'విజన్ 2020'ఇగ్నైటెడ్ మైండ్స్ వంటి గ్రంథాల ద్వారా కలాం యువతకు అందించిన బోధనలను ప్రతి యువతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కలాం జీవిత చరిత్ర అంటే కేవలం ఒక శాస్త్రవేత్త గాథ మాత్రమే కాదు అది లక్షలాది భారతీయులకు ప్రేరణనిచ్చే ఉద్యమం అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, వార్డు కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు మరియు నాయకులు నూకల బాలకృష్ణ, వెల్ది శ్రీనివాసరావు, నోముల రఘు, నలజాల రామకృష్ణ, పూసల పుల్లారావు, మెట్టెల రమణ, పితాని హరినాథ్, నున్న సాయి, సత్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అన్నారే తప్ప- ఒక్క సిక్స్ అమలు కాలే

## నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



వత్సవాయి జులై 27 (వార్తప్రభ) మండలంలోని కాకరవాయి, వేములనర్వ గ్రామాలలో మండలం పార్టీ అధ్యక్షులు గుత్త శంకర్రావు అధ్యక్షతన నిర్వహించిన బాబు షూరిటీ ు మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు. అనంతరం నూతనంగా కాకరవాయి గ్రామ పార్టీ అధ్యక్షున్ని రేళ్ళ శివరామకృష్ణ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలను ప్రశ్నించారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు, సంవత్సరానికి 18,000 రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి నీచంగా మోసం చేశారు. అలాగే, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పినప్పటికీ, ఏడాది గడిచినా ఈ హామీ నెరవేరలేదు, అని విమర్శించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఈ మోసాలను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేసి చంద్రబాబు చేసిన మోసాల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ శీను, బత్తుల రామారావు, రూప్లా నాయక్, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, కోట్టె నగేష్, మెండెం రామారావు, లెళ్ళ నాగేంద్ర రెడ్డి, బొడ్డు రవి, కాకరవాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తినేని శ్రీనివాసరావు, గ్రామ నాయకులు ఏపూరి నరేంద్ర, కొనకంచి సురేష్ బాబు, ఏపూరి వెంకటేశ్వర్లు, కలక అమ్మయ్య, రేళ్ళ గంగయ్య, వేముల శేషగిరి, రేళ్ళ పెద్దకృష్ణ, రేళ్ళ చిన్న రామయ్య, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడుదల రజని నీ కలిసిన ఎస్సీ సెల్ నేత కన్నమాల..



పెనుగంచిప్రోలు, జులై 27( వార్త ప్రభ ) : వైస్సార్సీపీ,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మరియు మాజీ శాసనసభ్యులు టీ,జే,ఆర్,సుధాకర్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఆదేశాల మేరకు ఎస్సి విభాగ కమిటీ నియామకాల లో భాగంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు పల్నాడు గుంటూరు జిల్లాల ఎస్సి విభాగ ఇన్చార్జ్ ఎన్ టీ ఆర్ జిల్లా పెనుగంచిప్రోలు, మండలం లోని తోట చర్ల గ్రామం కు చెందిన కన్నమాల శామ్యూల్, మరియు పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, చిలకలూరిపేట నియోజకవర్గ ఎస్సీ విభాగ కమిటీ నంబర్లు అందరితో కలిసి చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు మాజీ మంత్రివర్యులు, విడుదల రజిని నీ మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎస్సీలు కట్టుబడి ఉంటామని రాబోయే రోజుల్లో మేమందరం సమిష్టిగా కష్టపడి మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుంటేనే చిన్న కులాలకు మేలు జరుగుతుందని ఈ కూటమి ప్రభుత్వం వల్ల ఎక్కువగా నష్టపోయింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల పేదలేనని కన్నమాల శామ్యూల్ ,కొమ్ము చంద్రశేఖర్ , వాపోయారు, రాష్ట్రంలో ఎక్కువగా ఎస్సీల పైన దాడులు మానసిక వేధింపులు మైనార్ బాలికలపై అత్యాచారాలు జరగటానికి కారణం కూటమి ప్రభుత్వరెడ్ బుక్ రాజ్యాంగం ఇలాంటి పిచ్చి రాజ్యాంగాలు ఎన్నోచ్చినా, భారత రాజ్యాంగం వదిలిపెట్టదు అదే నిజం కాబట్టి మన రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు, కొమ్మూరి కనకారావు సారథ్యంలో మన ఎస్ సి సెల్ విభాగనాయకులు అందరం కూడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకోని రావడానికి సమిష్టిగా కృషి చెయ్యాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొచ్చర్ల రవి కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు. పందుల బుల్లబ్బాయి, తుమ్మలగుంట రమేష్, కొచ్చర్ల రాజారత్నం, యామర్తి రవి, నాదెండ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పొలివేటి ఉదయ్ కిరణ్, ఎడ్లపాడు మండల అధ్యక్షుడు రాయపూడి చెంచు రాజు చిలకలూరిపేట మండల అధ్యక్షుడు నల్లమాల సుబ్బారావు కారంపూడి మండల అధ్యక్షులు దారి వేముల కిరణ్ బట్టువారిపల్లి సర్పంచ్ ఏరువ కాశయ్య కారంపూడి మండలం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లపాటి శ్యాంసోన్, బిసి నాయకులు చల్లా కృష్ణ బండారి జయ బాబు అడ్వకేట్ దాసరి చిట్టిబాబు తదితర ఎస్సీ విభాగ నాయకులు పాల్గొన్నారు..

# అన్ని వర్గాల నిరుపేదలకు అండగా ఆర్యవైశ్యులు

## - రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం - మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ



పిఠాపురం, జూలై 27, ( వార్తా ప్రభ ) : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఆర్యవైశ్యులు ఉంటారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ అన్నారు.ఆదివారం పిఠాపురం ఎస్ కన్వెన్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా పిఠాపురం, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ ఎన్నో సేవ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు.ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు అడ్మినిస్ట్రేటివ్ వెలగా వెంకట నాగేష్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పిఠాపురం మండలం ,యు.కొత్తపల్లి మండలం, గొల్లప్రోలు మండలం అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారులు,కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం కాకినాడ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పులవర్తి కుమార్ చేయించారు.పిఠాపురం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రేపాక రమేష్, కార్యదర్శిగా కంభంపాటి శ్రీరామ్, కోశాధికారిగా కంచర్ల నగేష్, ఉపాధ్యక్షులు కొల్లేపల్లి శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి చిత్తులూరి రాజా, అధనపు కోశాధికారి కొత్త శ్రీను, యు.కొత్తపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కూరగాయల విఆర్ యం.కృష్ణ ,కార్యదర్శిగా సుతాపల్లి సతీష్ ,కోశాధికారిగా కడిమిశెట్టి వెంకటరావు, ఉపాధ్యక్షులుగా నేతి సత్యనారాయణ, అదనపు కార్యదర్శిగా చెన్నా శశిధర్, అదనపు కోశాధికారిగా కె.వి త్రిమూర్తులు, గొల్లప్రోలు మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ములుకూరి వెంకట్రాజు, కార్యదర్శి కేదార శెట్టి లక్ష్మీప్రసాద్, కోశాధికారిగా వెత్స వీర వెంకట రమణమూర్తి, ఉపాధ్యక్షులుగా గ్రంధి నాగ కృష్ణారావు ,అదనపు కార్యదర్శిగా దర్శిపూడి శ్రీధర్, అదనపు కోశాధికారిగా కేదార్ శెట్టి శ్రీధర్, మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, సలహాదారులుగా మరి కొంతమందికే ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం వారిని వాసవి మాత కండువాతో సత్కరించారు.

**ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం**
**- మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ**

ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్మ మాట్లాడుతూ మా రాజకీయ ఎదుగుదలకు కృషిచేసిన ఆర్యవైశ్యులకి రుణపడి ఉంటానని మా ఎదుగుదలకు వారు ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గ్రంధి నారాయణరావు బాబ్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పేరూరు గాంధీ ,ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రెటరీ పెనుగొండ కామరాజు, తూర్పుగోదావరి జిల్లా సంఘం అధ్యక్షులు భక్తుల సత్తిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కాకినాడ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నార్ల రత్నాజీ, జోన్ చైర్మన్ ఇమ్మడి శెట్టి నాగేంద్ర కుమార్, లలిత ఇండస్ట్రీ అధినేత కాకినాడ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మట్టే శ్రీనివాస్, గ్రంధి రాజేష్ పిఠాపురం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షులు దంగేటి సత్యనారాయణమూర్తి, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, బోడ సతీష్, కర్ణాటకపు శేషారావు, కుసుమంచి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా డివిజన్ వైసిపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా పార్టీ పార్లమెంట్ అబ్జార్వర్ మోదుగుల వేణుగోపాల రెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి తదితరులు
- వెలంపల్లి క్లాస్ కాదు మాస్, కార్యకర్తలతో అనునిత్యం మెలిగే వ్యక్తి వెలంపల్లి :: మోదుగుల





విజయవాడ పశ్చిమ జూలై 27 (వార్తా ప్రభ ప్రతినిధి)

విజయవాడ పశ్చిమ లో కార్పొరేషన్ లో 22 డివిజన్లలో 3 డివిజన్ లు వైసిపి ఓడిపోయిందని రానున్న ఎన్నికలలో 22 డివిజన్ లలోను వైసిపి గెలిచే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని మాజీ ఎంపీ మోదుగుల వేణు గోపాల రెడ్డి అన్నారు. అలాగే నేడు అబ్దుల్ కలం గారి వర్ధంతి, అబ్దుల్ కలాం గారిని చుస్తే రాకెట్లు ఉపగ్రహాలు గుర్తుకు వస్తాయి,అంబెడ్కర్ ని చుస్తే రాజ్యాంగం గుర్తుకువస్తదని చంద్రబాబు నాయుడుని చుస్తే నయా వంచన, మోసం గుర్తుకు వస్తదిని మాజీ ఎంపీ మోదుగుల వేణు గోపాల రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో ఎవరైనా వెన్ను పోటు పొడవాలంటే చంద్రబాబు ఫొటోకు దండం పెట్టుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో కల్పించారని, జగన్ మోహన్ రెడ్డి పర్యటనలలో తండోప తండాలుగా వస్తున్నా జనాలు వస్తున్నారు. ఆ జనాలను చూసి తెలుగుదేశం పార్టీది పోయే ప్రభుత్వమని వచ్చే ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమనే భావనలోకి అధికారులు వెళ్లిపోయారని వేణు గోపాల రెడ్డి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలలో ఓడిపోయాడు రాష్ట్ర ప్రజలు గెలిచారు, చంద్రబాబు నాయుడు గెలిచాడు రాష్ట్ర ప్రజలు ఓడిపోయారు. గెలిచినటువంటి ప్రజలను ఓడించినటువంటి ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడని ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని చెప్పటడం జరిగిందని సిగ్గు లేకుండా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేస్తున్నారు, ఎం సుపరిపాలన చేసావ్ చంద్రబాబు? అంటూ ఆయన ప్రశ్నించారు. 18ఏళ్ళు దాటినా మహిళకి సంవత్సరానికి 18 వేలు ఇస్తానని హామీ ఇవ్వడంతో మహిళలు అప్పులు చేసి వ్యాపారాలు మొదలుపెట్టారు. ఇప్పటి వరకు వాళ్ళకి 18 వేలు పడలేదులి ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 15 వేలు వేస్తానన్నావ్ అది సక్రమంగా అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో అధికారం వచ్చి దౌర్భాగ్య పరిస్థితి నెలకొల్పిన నారా చంద్రబాబు నాయుడు కి గుణపాఠం చెప్పాలిని ఆయన పిలుపునిచ్చారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ, వెలంపల్లి షూరిటీ విశ్వాసం గ్యారెంటీ అని సభికులతో నినదించారు. మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ...... ఎన్నికల ముందు దొంగ హామీలతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ త్రికరణ శుద్ధితో సంతకాలు చేసిన పత్రాలు ప్రజలకు పంచారు. జూన్ 24 నుంచి పథకాలు అమలు చేస్తానన్నారు. జూన్ 25 లో ఉన్నాం ఇప్పటికి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ధ్వజమెత్తారు. అమ్మఒడి లేదు, చేయూత లేదు, ఉచిత బస్సు లేదు, ఫీజ్ రీయంబర్స్మెంట్ లేదు, ఉచిత గ్యాస్ ఎంతమందికి వస్తుందో తెలీదని ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తే నారా లోకేష్ మెదడు లో నుంచి వచ్చిందంటున్నారు. చంద్రబాబు నిజం మాట్లాడితే తన తల వెయ్యి ముక్కలు అయ్యిద్దని ఋషి శాపం ఉందని గతంలో వైయస్ ఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. చంద్రబాబు ఎప్పుడు నిజాలు మాట్లాడడు, ఆ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పోరాటాలు చేస్తాం.....స్థానిక 45వ డివిజన్ రోటరీ నగర్ వద్ద స్థానిక డివిజన్ ఇంచార్జ్ సరగడ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా 45వ డివిజన్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలోకి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్ పార్టీ పార్లమెంట్ అబ్జార్వర్, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని 45వ డివిజన్ నూతన వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులార్పించారు. అనంతరం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో 45వ డివిజన్ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ గారి ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి క్యూ ఆర్ కోడ్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, క్లస్టర్ ఇంచార్జ్ కేసరి కృష్ణా రెడ్డి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, బాపతి కోటిరెడ్డి, ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కన్వీనర్లను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే తాతయ్య



పెనుగంచిప్రోలు,జులై 27( వార్త ప్రభ ) : కూటమి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కన్వీనర్లను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సన్మానించారు. పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు 171,176,181 వార్డు కన్వీనర్లు మహమ్మద్ ఆజాద్,కంచపోగు రవి,చింతల వెంకటేష్ లను ఎమ్మెల్యే శ్రీరామ రాజగోపాల్ తాతయ్య వారిని శాలువతో ఘనంగా సన్మానించి మేమంటో అందజేశారు,మిగతా ఎనిమిది వార్డుల్లో కూడా త్వరితంగా పూర్తి చేయాలని ఆయన కోరారు,సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రజల సమస్యలను తెలుసుకునే వారిదిగా ఆయన వివరించారు,ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చుంచు రమేష్ బాబు మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ,లగడపాటి ప్రవీణ్,మాదినేని వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ పై చర్యలు తీసుకోవాలి



పెద్దాపురం జులై 27(వార్తాప్రభ): పెద్దాపురం పట్టణం గురించి తప్పుగా వీడియో విడుదల చేసిన యూ ట్యూబర్ తులసి చందు పై వెంటనే చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు ఆధ్వర్యంలో పెద్దాపురం పోలీస్ స్టేషన్ కి ర్యాలీగా వచ్చి సబ్ ఇన్స్పెక్టర్ మౌనిక కి విజ్ఞాపన పత్రాన్ని అందజేసిన స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పెద్దాపురం పట్టణ మన పెద్దాపురం ఫేస్ బుక్ లో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, పెద్దాపురం పట్టణ మహిళలు,పెద్దాపురం రాజుగారి వీధి నుండి బైక్ ర్యాలీగా తరలివచ్చి పెద్దాపురం పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేశారు.వెంటనే యూట్యూబర్ తులసి చందు పై వెంటనే చర్యలు తీసుకోవాలని యూ ట్యూబర్ తులసి చందుని పెద్దాపురం తీసుకువచ్చి ఇక్కడ జరిగే వాస్తవాలు తెలియజేయాలని పోలీసులను కోరారు.

## 543 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూ

### 257 మందికి నియామక పత్రాలు - ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారులు



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట : స్థానిక శ్రీ శ్రీ పి జి ప్రాంగణంలో కేశినేని ఫౌండేషన్, ఏపీ ఎస్ ఎస్ డి సి సంయుక్తంగా జరిపిన జాబ్ మేళా కార్యక్రమం లో 543 మంది నిరుద్యోగ యువత హాజరుకాక 257 మంది ఇంటర్వ్యూలో సెలెక్ట్ కావడంతో అందించడం జరిగిందని అధికారులు తెలియజేశారు. మలి విడత ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్లు వెంకట్ ఆర్‌పి పూర్ణచంద్రారెడ్డి డాక్టర్ బివి రాజేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## వక్ఫ్ భూములను అభివృద్ధికి ఉపయోగించండి

### విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) అల్తాఫ్ బాబా వినతి

ఇబ్రహీంపట్నం, జూలై 27(వార్తా ప్రభ ప్రతినిధి): అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములు ఆక్రమణదారుల నుండి విడిపించి ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వ అభివృద్ధికి ఉపయోగించాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కు వినతి చేసారు హాజరు సయ్యద్ షాబుఖారీ ఆస్థాన పీఠాధిపతులు అల్తాఫ్ బాబా. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య తో కలిసి శనివారం నాడు ఎంపీ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని, అందుకు వక్ఫ్ భూములను ఉప యోగించుకోవాలని కోరినట్లు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో పలు వక్ఫ్ భూములు అన్యాకాంతం ఆక్రమణదారుల చేతిలో ఉన్నాయని వాటిని విడిపించి ముస్లింల సంక్షేమానికి మరియు ప్రభుత్వ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఆయనకు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ వక్ఫ్ భూముల్లో ముస్లింలకు ఉపయోగపడే, సంస్థలను ప్రభుత్వ ద్వారా ఏర్పాటు చేసేందుకు అందరితో సంప్రదించి చర్యలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్, షమ్స్ తబరేజ్, జైనుల్ ఆబిదీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని కోరుతూ..

### ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చిట్టి నగర్ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం

విజయవాడ పశ్చిమ జూలై 27 (వార్తా ప్రభ ప్రతినిధి) : ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కే.ఆర్ ఆంజనేయులు,సిఐటియు నాయకులు చౌదరి అధ్యక్షతన ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో పాల్గొన్న సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో చేసుకున్న ఒప్పందాల మేరకు ప్రజలపై విద్యుత్ బారాలను ప్రజలపై వేస్తుందని,గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు,స్మార్ట్ మీటర్ల ఏర్పాటును కూటమి ప్రభుత్వం నేడు అమలు చేస్తుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే విద్యుత్ బారాలు వేయమని అవసరమైతే తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు నేడు ప్రజలపై భారాలు మోప టం సరైనది కాదన్నారు. నాడు స్మార్ట్ మీటర్ల పగలగొట్టమని చెప్పిన లోకేష్ వాటిని అమలు చేయటం కూటమి ప్రభుత్వం వైఖరికి నిదర్శనం అన్నారు, అలాగే గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలపై కోర్టులో వాయిద్యం వేసిన నేటి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తాను కోర్టులో వేసిన కేసులు ఉపసమాధించుకున్నారా లేకపోతే ఆ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నారా చెప్పాలన్నారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్య బాబులి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలు పెంచిన చంద్రబాబుకు నాడు ప్రజలు కరెంటు షాక్ ఇచ్చారని,అసలే పెరిగిన నిత్యవసర ధరలు తో సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీలు వేయడం సరైనది కాదని,విద్యుత్ సర్దుబాటు చార్జీలు ప్రభుత్వమే భరించాలన్నారు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పుడో వాడుకున్న కరెంటుకు నేడు అదనంగా వసూలు చేయటం ప్రజా వ్యతిరేక విధానమని,స్మార్ట్ మీటర్లు ఇళ్లకు వ్యాపార సంస్థలకు పెట్టేందుకు వస్తే నిరాకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.. ఐఎఫ్టియు నాయకులు రమణ, ఏఐటీయూసీ నగర నాయకులు కొట్టు రమణారావు,తాడి పైడయ్య, సిఐటియు నాయకులు నారాయణ,సూరిబాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, మహిళా సంఘం నాయకులు గాదే ఆదిలక్ష్మి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు రాయన గురునాథం, మహిళా సమాఖ్య నగర నాయకులు బంక ఝాన్సీ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణపలపై దృష్టి పెట్టాలి



విజయవాడ పశ్చిమ జూలై 27 (వార్తా ప్రభ ప్రతినిధి)

విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టినప్పుడు మంచి భవిష్యత్‌ను సొంతం చేసుకుంటారని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్‌కెప్టా క్లబ్‌ను ఆ కళాశాల ఆవరణలో చిట్టా అమర్‌సుధీర్ ప్రిన్సిపాల్ ఎస్ శరవణకుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నూతన ఆవిష్కరణలు, పరిశోధనల ఆలోచనలకు వేదికగా ఈ క్లబ్ పని చేస్తుందన్నారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు దీనిద్వారా కృషి జరుగుతుందన్నారు. ఈ విధమైన విభాగాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్లబ్ ద్వారా థీమ్ ప్రదర్శనలు, పరిచయ కారయక్రమాలు ఇతర అవగాహనా చర్చా వేదికలను నిర్వహించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్స్ విభాగ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు గిరి కుమార్ కార్యదర్శిగా డేవిడ్



ఇబ్రహీంపట్నం, జూలై 27(వార్తా ప్రభ ప్రతినిధి): జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్) సర్వసభ్య సమావేశం ఆదివారం కొండపల్లిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.నూతన కార్యవర్గ సభ్యులను ప్రెస్ క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ బాషా ప్రతిపాదించగా క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గౌరవ అధ్యక్షుడిగా మన్నె నాగేశ్వరావు,అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు పిన్నిక గిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా డేవిడ్,కోశాధికారిగా రాంబాబు,ఉపాధ్యక్షుడిగా నిశ్శంకర సురేష్,సహాయ కార్యదర్శిగా షేక్ రహీం,కార్యవర్గ సభ్యులుగా వెంకట్రావు, నాగరాజు, మురళి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



వార్తా ప్రభ ప్రతినిధి విస్సన్నపేట : స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పరిపాలన సందర్భంగా నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, జిల్లా సహకార సంఘం అధ్యక్షులు నెట్టెం రఘురాం విజయవాడ కనకదుర్గమ్మ గుడి డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్బారావు రాయల, మాజీ మండల టిడిపి అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు, విస్సన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, శ్రీ శ్రీ ఆర్ పి, తాత కుంట్ల గ్రామ టిడిపి అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, డి సాంబశివరావు ఏ మల్లికార్జునరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



కాకినాడ జులై 27(వార్తాప్రభ): హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే చిప్పాడ కేశవరావు జయంతి సందర్భంగా రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో సెక్రటరీ రేవతి అధ్యక్షతన ముఖ్య అతిథులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా.. పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు.మనం ఆరోగ్యంగా ఉన్నామంటే దానికి ముఖ్య కారణం పారిశుధ్య కార్మికులే అని, ఎండైనా,వానైనా లెక్కచేయకుండా, తమ ఆరోగ్యం ఎలా ఉన్నా, అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తపనతో, ధనికులు పేదవారు అని చూడకుండా ప్రతి ఇంట్లో చెత్తను సేకరించి కాకినాడను క్లీన్ సిటీగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమని తెలిపారు. వారే గనక లేకపోతే ప్రతి ఒక్కరు అనారోగ్యాన్ని గురవుతారని అలాంటి వారిని తక్కువగా చూడడం సబబు కాదని అన్నారు. రెయిన్ బో క్లబ్ సభ్యులు ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్నా తమ వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారని, పేద ప్రజలకు అండగా ఉంటూ..మరెంతో మందికి ఇలాంటి సేవలు అందిస్తూ మంచి పేరుతో ముందుకు సాగాలని చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,లక్ష్మి నాగేంద్ర,వేంకటేశ్వర రావు,రేవతి, మణి,పవన్,వేణు మాధవి,ఉమా దేవి,శ్రీనివాస్,లోహిత, డియాన్ష్ షణ్ముఖ్, జ్యోష్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన డా భానుమూర్తి



మచిలీపట్నం వార్తా ప్రభ ( ప్రతినిధి): సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఆదివారం అరిసేపల్లి,చిట్టిపాలెం గ్రామం లో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 140 మంది పరీక్షలు చేయించుకోగా 15మంది కి కంటి ఆపరేషన్లు అవసరం వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ అవసరమైన రోగులకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రిఫర్ చేశారు, ఉచిత కళ్లజోళ్లు రోగులకు పంపిణీ చేశా. దీనిలో భాగంగా ప్రముఖ ప్రభుత్వ కంటి వైద్య నిపుణుడు, ప్రభుత్వ సర్వజన వైద్య శాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ భానుమూర్తి పాల్గొని రోగులను పరీక్షించి, ఉచిత సేవలు అందించారు ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ పోతుకూరి ఆంజనేయులు,సమితి సేవాదళ్ సభ్యులు,చిట్టి పాలెం సర్పంచ్ రత్తయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## చర్మకారులకు రుణాలు కల్పించాలి



గుడ్లవల్లేరు జూలై 27(వార్తా ప్రభ ప్రతినిధి): చర్మకారులకు రుణాలను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం అధ్యక్షుడు.. బుల్లా రాజారావు ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు శనివారం వినతి పత్రాన్ని అందించినట్లు చర్మకార సేవా సంఘ జిల్లా అధ్యక్షుడు ఉడుముల నరేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుల్లా త్యాగరాజు ఆదివారం విలేకరులకు తెలిపారు. జిల్లాలోని చర్మకారులు, డప్పు కళాకారులకు ఒక్కొక్కరికి రూ. 2లక్షల రుణం మంజూరు చేయాలని కోరామని పేర్కొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## బిజెపి నేత ఎం రవికుమార్ యాదవ్




శేరిలింగంపల్లి,జులై 27 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోల్ దొడ్డి గ్రామంలో సేవాభారతి ఎల్విహెచ్ గ్రీన్ ల్యాండ్స్ డా.ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.అదే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

## - డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు




కాకినాడ జులై 27(వార్తాప్రభ): ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వర్షాకాలంలో కరెంటు స్తంబాలకు, నేలకొరిగిన ఎలక్ట్రికల్ వైర్లకు దూరంగా ఉండలనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ .బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. వర్షాకాలంలో తడిగా, చిత్తడిగా ఉండే ప్రాంతాలు, నీరు నిలువ ఉండే ప్రాంతాలు అధికంగా ఉంటాయి. కనుక ఎలక్ట్రికల్ షాక్ సెర్క్యూట్కు గురయ్యే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో కరెంట్ స్తంబాలకు,నేలకొరిగిన ఎలక్ట్రికల్ వైర్లకు దూరంగా ఉండలని, వర్షం పడుతున్నప్పుడు చెట్లకింద నిలబడి ఫోన్లో మాట్లాడటం వంటివి చేయరాదని, మూగజీవులు అటువైపు రాకుండా జాగ్రత్త పడాలని ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లకు వివరించారు. వాతావరణ శాఖ సూచనలు పాటించాలని తెలిపారు. తదుపరి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కళాశాల పరిసరాలలో వారికి అవగాహన కలిగించి తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి.అశ్విని, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎల్ దివాకర్ రావు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# భోనమెత్తిన బాచుపల్లి....

## తరలివచ్చిన ప్రజాప్రతినిధులు



నిజాంపేట్ జూలై 27 (వార్తాప్రభ) : బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం (ఏడు గుళ్ల)లో రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ ఆహ్వానం మేరకు భోనాల పండుగ ప్రత్యేక పూజ కార్యక్రమానికి ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాచుపల్లి మండల ప్రజలందరికీ భోనాల పండుగ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని వీరేష్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటు జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కళాకారుల నృత్య ప్రదర్శనలు



శేరిలింగంపల్లి,జులై 27 (వార్తాప్రభ): మాదాపూర్ లోని శిల్పారామం లో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ గురువు కిరణ్మయి బోనాల ఆధ్వర్యంలో రెండవ రోజు "భారతీయ నృత్యన్వయ మహో త్సవ"ఏ ఫెస్టివల్ అఫ్ పరంపర లో సంచలన స్కూల్ అఫ్ డాన్స్ పద్మకల్యాణ్ శిష్య బృందం ప్రహ ళ్లాద పట్టాభిషేక శబ్దం, వినరో భాగ్యము విష్ణు కథ అంశాలను ప్రదర్శించారు. వనశ్రీ జయరాం శిష్యుడు వసీం



రాజా మహాదేవ శంభో,జగదోదరణ,దేవం దేవం భజే అంశాలను ప్రదర్శించి మెప్పించారు.రొయ్యురు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ మరియు ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ ఫౌండర్ మరియు వనశ్రీ రావు సంగీత నాటక అకాడమి విచ్చేసి కళాకారులను అభినందించారు.

# సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, జూలై 27 (వార్తాప్రభ) :



సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# నలుగురు జూదరుల అరెస్ట్

**-రూ.14,590 నగదు స్వాధీనం**
**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**-రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరిక**

మంగళగిరి జూలై 27 (వార్తాప్రభ) :

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను మంగళగిరి రూరల్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.14,590ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ... పేకాటలో పట్టుబడిన నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. మంగళగిరి రూరల్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడి పందాలు, ఇతర జూదాలతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు వినతిపత్రం అందజేసిన బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



కుత్బుల్లాపూర్ జూలై 27 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కు ఆదివారం గాజులరామారం, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బాలయ్య నగర్లో కొన్ని సంవత్స రాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి బాలయ్య నగర్ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కొరవడింది

## - ఎం రామకృష్ణ ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




విజయవాడ, జులై 27(వార్తాప్రభ): కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్ టి యు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి జి. హరి కృష్ణారెడ్డి అధ్యక్షతన వహించగా ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ఒకడుగు ముందుకేసి కోటి రూపాయలు సంక్షేమ నిధికి ఇస్తున్నానని ప్రకటించాడు. 1996 లో ఏర్పడిన సంక్షేమ బోర్డులో నేటికి 29.56 కోట్ల మంది కార్మికులు ఉన్నట్లు పార్లమెంటులో ప్రకటించారు. కార్మికులు సంక్షేమ బోర్డుకి కట్టిన డబ్బులు రూ. 98 వేల కోట్లు అయితే వాటిలో కేవలం 38 వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు పార్లమెంటులో కార్మిక శాఖ మంత్రి ప్రకటించారు. మన రాష్ట్రంలో కార్మికులు సంక్షేమ బోర్డుకి చెల్లించిన నిధులు వందల కోట్లు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చిత్తశుద్ధి కొరవడిందని రామకృష్ణ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. వివిధ రాష్ట్రాల్లో విద్య, వైద్యం, ప్రమాద బీమా తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తూన్న మన రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందన్నారు. భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులు సంక్షేమ పథకాలు అమలుకు ఐక్యంగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు షేక్ మీరావలి, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కెవి రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల కుమార్ లు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు కె. రవీంద్ర, చారి, కాళీ, మదు, మోహన్, అరుణోదయ శ్రీను, పివోడబ్ల్యూ నగర అధ్యక్షుడు ఆసియా, కనకరావు, నాని, కాంత్రి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు

## - సేవా తత్పురులు తాడిబోయిన రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి,జులై 27 (వార్తాప్రభ):జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,మియాపూర్ లో గల గ్రేస్ అనాధాశ్రమంలో,మాత పితృ సమానులైన వృద్ధులకు అల్పాహారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ,జూలై 4వ ఆదివారాన్ని జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.అందులో భాగంగానే నేటి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అని అన్నారు.సృష్టిలో తల్లిదండ్రులకి మించిన దైవం లేదు అందుకే అనాదిగా ఈ సృష్టిలో ఈ సమాజంలో తల్లి,దండ్రి,గురువు, దైవం అని అంటారు.ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఈ సృష్టికి ఈ సమాజానికి తెలియజేసేవాడు ప్రమద గణాధిపతి అయిన గణపతి స్వామి.తల్లి తన సంతానాన్ని నవమాసాలు మోసి,కనీ,పెంచి, వారిని ఒక పూట పస్తు ఉండైనా సరే నిస్వార్ధంగా,సపర్యలతో పెద్దవాళ్ళను చేస్తుంది.తండ్రి తన సంతాన సర్వతో ముఖాభివృద్ధికి తన చెమటను రుధిరంగా మార్చి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాడు.తల్లిదండ్రులు నిస్వార్ధపరులు.నేటి యువత స్వార్ధ చింతనతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సినది పోయి,స్వార్ధ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి,అనాధాశ్రమాలపాలు చేస్తున్నారు.ఇది సమాజానికి శుభపరిణామం కాదు.కావున స్వార్ధ చింతనను విడనాడి,తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాదు,కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ,పాలం శ్రీను,మల్లేశ్వర రావు,బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసే నాయకుడు చంద్రబాబు



తిరువూరు, వార్త ప్రభ ప్రతినిధి.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి మాట్లాడుతూ అబద్ధాల చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి 13 మాసాలు అవుతున్న ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేకపోయారనీ, ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు వెనక పెట్టిన విద్య ఇప్పుడు ప్రజలకు అర్థమైందనీ, మనము చంద్రబాబుకి ఓటు వేసి మోసపోయాము అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. మొన్న ఒక బాధ్యతగల మంత్రి అచ్చమ నాయుడు మాట్లాడుతున్నాడు.. మహిళలకు 1500 రూపాయలు ఎకౌంట్లో వెయ్యాలంటే రాష్ట్రం అమ్ముకోవాలి.. ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేక పోతుంది... ప్రజలకు ఎన్నికల్లో కరెంట్ చార్జీలు పెన్షన్ అని చెప్పి ఇప్పుడు ప్రజలపై కరెంటు చార్జీలు భారం పెంచి పేదవాడి పై ఆర్థిక భారం పెంచాడు. పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు అన్ని పథకాలు కొనసాగేలా నేను ముందు ఉంటాను అని చెప్పి ఇప్పుడు మాట్లాడకుండా మౌనం పాటిస్తున్నాడు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది ప్రజలను మోసం చేస్తుంటే ఏమి మాట్లాడలేకపోతున్నారు బిజెపి నాయకులు మనందరం జగన్ పిలుపు నందుకుని చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం జగన్ ని ముఖ్యమంత్రిగా చేసే వరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని స్వామి దాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఐఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు మంత్రి కొలుసు పార్థసారథి ప్రోత్సాహకం



నూజివీడు, జూలై 27 (వార్తాప్రభ) :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి మరోసారి యువత పట్ల తన మక్కువను చాటుకున్నారు. ఈ ఏడాది నుంచి ఐఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు తన సొంత డబ్బును ప్రోత్సాహకంగా అందించి వారి కృషి, పట్టుదలను గుర్తించాలని మరింత మంది విద్యార్థులు మంచి చదువులు చదివేలా స్ఫూర్తిని కలిగించాలని భావించారు. అంధులో భాగంగా దేశంలో ఏ ఐఐటీలో అయినా సీటు సాధించిన విద్యార్థులకు తన సొంత నిధులను ప్రోత్సాహకంగా అందిస్థానని ప్రకటించారు. ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పిస్తారు. ఎస్టీ విద్యార్థులకు 1,00,000, ఎస్సీ లకు 75,000, బీసీ లకు 50,000, ఓసి విద్యార్థులకు 25,000 రూపాయలు తన సొంత డబ్బునుంచి ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి కన్నవారికి దేశానికి మంచి పేరు తేవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని తన వంతుగా ఈ కార్యక్రమం చేపట్టానని అన్నారు. యువత ప్రత్యేకించి విద్యార్థులు తమ సమస్యలు తెలియచేస్తే వెనువెంటనే అది పరిష్కారం అయ్యేదాకా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను పర్యవేక్షిస్తారు. అది ఎటువంటి తీవ్ర సమస్య అయినా సమసిపోవలసిందే. అంత శ్రద్ధ పెట్టడంవల్లే.. నిరంతరం పర్యవేక్షించడం వల్లే ప్రస్తుతం నూజివీడు ఐఐటి సమస్యల నుంచి బయట పడడమే కాదు అద్భుతంగా పనిచేస్తుంది. ఈ సంవత్సరం అందులో చేరడానికి విద్యార్థులు భారీ సంఖ్యలో ఆసక్తి చూపారు.

# అమ్మవార్లకు శ్రావణ మాసపు సారె చీర సమర్పణ



జి.కొండూరు జూలై 27 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం విగ్రహ దాతలు కీర్తిశేషులు పెదగమళ్ళ వెంకటేశ్వరరావు పద్మావతి దంపతుల కుమారుడు, కోడలు డా. పెదగమళ్ళ నాగరాజు నాగరాణి,కుటుంబ సభ్యులు,బంధువులు అమ్మవార్లకు ఆదివారం చీర సారెను సమర్పించారు.ముందుగా గ్రామంలో ని అమృతలింగేశ్వర స్వామి సహిత పార్వతీదేవి అమ్మవారికి సారెను అందించారు. తదనంతరం శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఆండాలమ్మ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు సారె సమర్పించి కోదండ రామాలయంలో స్వామివార్లకు



నూతన వస్త్రాలు బహుకరించి సీతమ్మవారికి సారెను అందించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసపు సారెను అందించడం తమ ఆనవాయితీగా ఇస్తున్నామని పద్మావతి తెలియజేశారు. మంగళ వాయిద్యాలతో ఆలయ పూజారి కృష్ణమాచార్యులు పెదబాబు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు స్వీట్లు, గాజులు, చలిమిడి, పాయసం,పులిహోరతో పాటు గోరింటాకు అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని, నాగ రాజ్యలక్ష్మి,నాగ శిరీష, వేములకొండ సునీత, పలువురు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపు లో జాప్యత ను నివారించాలి....

### డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ డిమాండ్



విజయవాడ, జులై (వార్తాప్రభ): ఇటీవల బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల కు సంబంధించిన పొజిషన్ ఐడీ లను కేటాయింపు చేసి వెంటనే జీతాలు చెల్లించటానికి ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను, ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వర రావు నేడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, ఏ. సుబ్బారెడ్డి ని కలిసి వివిధ సమస్యలను చర్చించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరు నమోదుకు గతం లో ఇచ్చిన హామీలను అనుసరించి ఉదయం 9.00 గంటల నుండి గం.9 10 వరకు గ్రేస్ పీరియడ్ గా ప్రకటించాలని, తెలుగు హిందీ సబ్జెక్టులకు సంబంధించి పదోన్నతులు కల్పించాలని పదో తరగతి స్పాట్ వేల్యూషను,పరీక్ష నిర్వహణ, పాఠశాల నిర్వహణ గ్రాంట్లు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని యాపుల భారాన్ని తగ్గించి బోధన సమయం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీని పై ఉన్నతాధికారం తో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ డైరెక్టర్. సుబ్బారెడ్డి తెలియజేశారు.

## ఘనంగా జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

### -ప్రారంభించిన ఏం.పి. ఈటల,ఎమ్మెల్యే కెపి. వివేకానంద్





పేట్ బషీరాబాద్ జూలై (వార్తాప్రభ) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి జాతీయ రహదారిపై నూతనం గా ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ను శనివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అనుభవం గల డాక్టర్ల బృందంచే ఏర్పాటుచేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" యాజమాన్యానికి శుభాకాంక్షలు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాలలోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి" మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, సువర్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్, డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## శివానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత రామచంద్ర రావు



కుత్బుల్లాపూర్ జూలై (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ లీగల్ సెల్ నాయకులు శివానంద్ మడపాటి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, గిరివర్ధన్, భరత్ సింహ రెడ్డి, కన్వీనర్ శేఖర్ యాదవ్, కార్పొరేటర్ శేషగిరి, డివిజన్ అధ్యక్షులు కేశవ్,మణికంఠ, రాజేష్, కృష్ణారెడ్డి, ప్రసాద్ ప్రశాంత్, సిద్దార్థ భీమ్ రాజు,గజానంద్, శ్రీరాములు, రమేష్, శ్రీనివాస్ బలరాం, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

### ఫలహార బండి ఊరేగింపు లో

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి,జులై (వార్తాప్రభ): తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయా లకు ప్రతీక అయిన బోనాల పర్వ దినం సందర్భంగా జగద్గిరి గుట్టలో బోనాల ఉత్సవాల లో భాగంగా నిర్వ హించిన ఫల హారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శిల్ప రామంలో అలరించిన భారతీయ నృత్య మహోత్సవం



శేరిలింగంపల్లి,జులై (వార్తాప్రభ):మాదాపూర్ లోని శిల్పారామం లో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ కిరణ్మయి బోనాల ఆధ్వర్యం లో రెండు రోజుల " భారతీయ నృత్యన్వయ మహోత్సవ" ఏ ఫెస్టివల్ అఫ్ పరంపర ఉత్సవాన్ని శనివారం ప్రారంభించారు. పద్మశ్రీ అవార్డీ డాక్టర్ పద్మజ రెడ్డి శిష్య బృందం "కాకతీయం" నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. కిరణ్మయి బోనాల కుమార్తె లు పదవర్ణం మరియు రామచరితం ప్రదర్శించారు. ప్రెసిడెంట్ ప్రజ్ఞాభారతి శ్రీనివాస్ వెంట్రప్రగడ ముఖ్య అతిథిలుగా విచ్చేసి కళాకారులను గురువులను సత్కరించారు.



# పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

- అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ నెంబర్ మా పార్టీ నాయకుల నెంబర్లు సైతం ట్యాపింగ్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఉదయం రెండు గంటలు తప్ప ప్రజలకు అందుబాటులో ఉండని కూకట్ పల్లి ఎమ్మెల్యే
- ఇప్పటికీ అధికారులను బెదిరించి నెపం వాళ్ల మీద వేయాలని చూస్తాడు
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసింది
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, జులై (వార్తాప్రభ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పెద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పనిచేస్తుందని టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే అని చెప్పుకునే కృష్ణారావు రోజుకు రెండు గంటలకు మించి ప్రజలకు అందుబాటులో ఉండడని పేరుపొందిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ శనివారం మూసాపేట్ లోని హేమ దుర్గాభవాని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్, 25 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వరి వేస్తే ఒరేయ్ అన్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు. రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.9,000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్ పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు. కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడం లేదంటూ నానాయాగి చేసే కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం, అధికారులను బెదిరించడం, ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని రమేష్ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను, చెరువులు, కుంటలు ఆక్రమించి నాయకులు, కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో బిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వడం ఉన్నట్లు ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి ఆయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.

### మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో

## పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు..

**ఉత్సాహంగా పాల్గొన్న నెలాఖరు సమావేశంలో సభ్యులు.. సంస్థలో సభ్యత్వం కోసం 200 మందిని ప్రాసెస్.. వైద్య ఖర్చుల నిమిత్తం రు॥ 10 వేలు వితరణ.. కొల్లి ప్రభాకరరావు జ్ఞాపకార్థం మానవతా సంస్థకు రు॥ 50,000 భూరి విరాళం.. హర్షం వ్యక్తం చేసిన మానవతా గుడివాడ కార్యవర్గ సభ్యులు..**





గుడివాడ జూలై (వార్తాప్రభ) : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ నెలాఖరు సమావేశం దండమూడి సీతారామస్వామి గారి అధ్యక్షతన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ఆవరణలో శనివారం ఉదయం నిర్వహించారు. తొలుత సెక్రెటరీ నందమూరి పద్మజ మాట్లాడుతూ గత నెలలో మొత్తం 12 ఫ్రీజర్ బాక్సులు, 10 శాంతి రథాలు ఉపయోగించడం జరిగిందని తెలిపారు. అలాగే రాబోయే నెలలో కార్యక్రమాలు ఈ సందర్భంగా చర్చించడం జరిగినది. అనంతరము ప్రెసిడెంట్ సీతారామస్వామి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ సంస్థ సభ్యత్వాలు బ్యాంకులో 120 మంది జమ చేసినట్లు తెలిపారు. తరువాత 200 మందిని ప్రాసెస్ నందు ఉన్నట్లుగా పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు మాట్లాడుతూ సంస్థ ఆవిర్భావము నుండి కార్యక్రమాలు తెలియజేశారు. తరువాత ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే కరములు గొప్పవని చెప్పడం జరిగింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మన సంస్థ ఉద్దేశమని నొక్కి వక్కాణించారు. తరువాత సన్మాన గ్రహీతలైన జె.వి.వి కుమారి, దోబ రాజేష్ లకి మానవత సంస్థ తరపున శాలువా కప్పి పూలబొకేతో మరియు మెమోంటోలతో సత్కరించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సీనియర్ లక్ష్మయ్య కు వైద్య ఖర్చుల నిమిత్తము 5వేల రూపాయలు, ధనియాల పేట నివాసిని కర్రీ భవానికి వైద్య ఖర్చుల నిమిత్తము 5వేల రూపాయలు ఆర్థిక సహాయం, అలాగే మట్టుపల్లి బలరాం 1000 రూపాయలు, సూరిబాబు రు॥ 500 లు అందజేశారు. కీర్తిశేషులు కొల్లి ప్రభాకర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె నీలిమ అల్లుడు చంద్రశేఖర్ వర్మ ఆయన జ్ఞాపకార్థం సంస్థ సేవా కార్యక్రమాలకు 50000 చెక్కును సంస్థకు అందజేయడం జరిగింది వారికి సభాముఖముగా కరతాళ ధనుల మధ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు అడ్వైజరిబోర్డు సభ్యులు.. 100 మంది సభ్యులు హాజరై ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు చివరిలో ఉమ్మడి కృష్ణాజిల్లా పదవీకాలం ముగిసి మరల పొట్లూరి వీర శేషగిరిరావు గారికి 25 -26 ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీకి అలాగే ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ అయిన దండమూడి జయలక్ష్మిని ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ గా 25 -26 సంవత్సరానికి నియమించిన సందర్భంలో వాని సత్కరించడం జరిగినది.

## చట్టసభలలో బి.సి.లకు 44%శాతం రిజర్వేషన్ల కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలి

- గతంలో జరిగిన పొరపాటును సరిదిద్దుకోండి
- రాహుల్ గాంధీ కి డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి



అనంతపురం, జులై (వార్తాప్రభ): దేశంలో 56%శాతం ఉన్న బి.సి. లకు ఏ రాజకీయ పార్టీ కూడా ఇంతవరకు ఎలాంటి న్యాయం చేయడం లేదనీ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు.. ఇందులో కాంగ్రెస్ పార్టీది ప్రధాన పాత్ర గా ఉందనేది దేశ ప్రజలకు, బి.సి.లకు కూడా తెలుసు అని ఆయన అన్నారు.కానీ రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా సామాజిక న్యాయం గురించి, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారనీ,ఆ దిశగానే ఆయన అడుగులు కూడా పడుతున్నాయన్నారు.ఇలాంటి తరుణంలో ఢిల్లీలో జరిగిన "భాగిదారీ న్యాయ సమ్మేళనం" లో బలహీన వర్గాల కు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎలా ముందుకు తీసుకొని వెళ్ళాలి అనే అంశం మీద దేశ వ్యాప్తంగా చర్చ కు అవకాశం ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు బలహీన వర్గాలను ఓటు బ్యాంక్ గానే వాడుకొని వారికీ చాలా నష్టం కలిగించారన్నారు.అందుకే జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా రాహుల్ గాంధీ ఇండియా కూటమి ద్వారా పార్లమెంట్ లో అధికార పార్టీ మీద ఒత్తిడి తీసుకొని రావాలన్నారు. బి.సి.లకు చట్టసభ లలో రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో చట్టం తీసుకొని రావడానికి కృషి చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, (ఆర్.పి.ఎస్.) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు రాహుల్ గాంధీ కి విజ్ఞప్తి చేశారు.

## చిన నందిగామ లో సుపరిపాలనలో తొలిఅడుగు



జి.కొండూరు జులై (వార్తాప్రభ): స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆదేశాలమేరకు మండలం లోని చిన నందిగామ గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం వెంకట్ చౌదరి, గ్రామ సర్పంచ్ ధనేకుల శ్రీకాంత్, బూత్ కన్వీనర్ కోయ పాపారావు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు బలుసు మార్టిన్, షేక్ కోదాం సాహెబ్, కొండపల్లి రాంబాబు, దేశ బోయిన శ్రీకాంత్, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, మైలవరపు నాగేశ్వరరావు, కొండపల్లి రోశయ్య తదితరులు గ్రామంలోని ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలంకారి కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



పెడన జులై (వార్తాప్రభ): ప్రముఖ వ్యాపారవేత్త మెట్ల దుర్గా నాగేశ్వరరావు (చిన్న ) గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కలంకారి కార్మికులకు పూర్తిగా పనులు స్తంభించడంతో కుటుంబం గడవలేని పరిస్థితి ఏర్పడిందని తెలుసుకున్న దుర్గా నాగేశ్వరరావు తన వద్ద పనిచేస్తున్న కార్మికులకు నిత్యవసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. ఇటువంటి కార్యక్రమాలను గతంలో కూడా ఎన్నోసార్లు చేశామని కార్మికుల వల్లే ఈ రోజున ఇంత స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాదు మరియు గరికి ముక్కు చంద్రబాబు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.

## వ్యాపార రంగంలో యువత పోటీగా ముందుకు రావాలి

### -కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి,జులై (వార్తాప్రభ): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టిఎన్జీవోస్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన హెూషి నో ఎలివేటర్లు , ఎస్కలేట ర్లు ఆఫీస్ ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భం గా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యాపార రంగంలో అడుగు పెట్టిన రాజ్ కుమార్ వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినా భివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇలాంటి చిన్న ,మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందడం వల్ల, స్థానిక ప్రజలకు సేవలతో పాటు ఆర్థికంగా మద్దతు కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం యువతకు ఉపాధి కల్పించడానికి ముందుకు రావడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు. అలాంటి సంస్థలు స్థానికంగా ఏర్పడితే,మౌలిక సదుపాయాల అభివృద్ధి జరిగే అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. వ్యాపార రంగంలో యువత పోటీగా ముందుకు రావాలని,ప్రభుత్వ సహకారం కూడా వారి పట్ల ఉండేలా తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ వర్గీన్,కృప రక్షణ,ప్రేమ కుమార్,సీనియర్ నాయకులు రాజేందర్,గోపి,శేఖర్,రంగస్వామి,సుమన్,ప్రసాద్, నగేష్, బాబు,రామకృష్ణ,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టండి

### మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రం అందజేసిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి



పెడన, జులై (వార్తాప్రభ): పెడన పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి కి మున్సిపల్ ఏఈ కి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి మాట్లాడుతూ పెడన పట్టణ మెయిన్ రోడ్డు స్థానిక పాత కూరగాయల మార్కెట్ ముందు పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర పొట్టి శ్రీరాములు వర్ధంతి జయంతి నిర్వహించుటకు ఆ చుట్టూ మట్టి నేల ఉండటం వలన కార్యక్రమాలు చేసుకొనుటకు ఇబ్బంది కలుగుతున్నది. కావున పొట్టి శ్రీరాములు విగ్రహం ముందు చుట్టూ పరిసర ప్రాంతంలో సిమెంట్ కాంక్రీట్ వేయవలసిందిగా విజ్ఞప్తి చేశామన్నారు డా. కొల్లూరి. ఆర్యవైశ్య రుద్రభూమి స్మశాన వాటికకు వెళ్ళుటకు తామర చెరువు పక్క నుంచి సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయాలని దారిలో ఉన్న ముళ్ళ చెట్లను తొలగించాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నామని డా. కొల్లూరి చిన్న తెలియజేశారు. ఈ సమస్యలపై స్పందించిన పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ వెంకట కుమారి ప్రసాద్ మాట్లాడుతూ మీరు మా దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలు పరిశీలించి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని డా. కొల్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కే టి మురళీకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు చిలకల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు విస్తృతమైన "విజిబుల్ పోలీసింగ్"-ఎస్సై శుభ శేఖర్



ఆగిరిపల్లి, జూలై 27( వార్తా ప్రభ ) నూజివీడు డిఎస్పి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు రూరల్ సిఐ కె రామకృష్ణ,ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి లో పెద్ద కోటయం సెంటర్ లో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వారు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్ఐ సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. "వేగం వద్దు -ప్రాణం ముద్దు" అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు. విజిబుల్ పోలీసింగ్ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ లను వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ఈ విజిబుల్ పోలీసింగ్ మరియు అవగాహన కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు నేరాలను నివారించడానికి దోహదం చేస్తుందని ఎస్ఐ శుభ శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటువంటి ప్రయాణాన్ని చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని వాహనదారులకు తెలియ చేసినారు.

# మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఎపి ఎన్జీజీఓ సంఘ బాధ్యత..

## -ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్




విజయవాడ, జులై 27(వార్తాప్రభ): దేశంలో ఏ ఉద్యోగ సంఘానికీ లేనంత చరిత్ర ఒక్క ఏపీ ఎన్జీజీఓకి మాత్రమే ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని సంఘం గౌరవ ప్రతిష్టను పెంచే విధంగా బాధ్యతగా సంఘాన్ని బలోపేతం చేసుకునేలా కార్యక్రమాలు నిర్వహించాలని మహిళా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేరేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఏపి ఎన్జీజీఓ మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం గాంధీనగర్ లోని ఎన్జీజిఓ హోమ్ లో చైర్ పర్సన్ వి. నిర్మల కుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం సంఘం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఎన్జిజీవోలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగుల సంఘాలలో మహిళా ఉద్యోగ సంఘం కీలకపాత్ర పోషించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళా ఉద్యోగుల సంఘం కూడా తాలూకా, జిల్లాస్థాయిలో బలమైన నిర్మాణం చేసుకోవాలని కోరారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న చైల్డ్ కేర్ లీవ్ వినియోగంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను గుర్తించి వాటిని సవరించి, స్పష్టత కలిగించే ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు చాలా కాలంగా బకాయి ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలనీ, పి ఆర్ సి కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యయన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని మహిళా ఉద్యోగుల సంఘం చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, రాష్ట్ర మహిళా విభాగం చైర్పర్సన్ నిర్మల కుమారి, కన్వీనర్ పి. మాధవి, కోశాధికారి శివలీల, కో కన్వీనర్ వి.వి. లలిలాంబ, రాష్ట్ర కార్యదర్శి బి. తులసి రత్నం, వివిధ జిల్లాల మహిళా నాయకులు, ఏఐఎస్ జిఇఎఫ్ మహిళ సబ్ కమిటి కన్వీనర్ యం. రాజ్యలక్ష్మి, ఏఐఎస్జిఇఎఫ్ ఎన్ఈసి సభ్యురాలు వి. శాంత మరియు క్యాపిటల్ సిటీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : పిఆర్ డిప్యూటీ డైరెక్టర్

మచిలీపట్నం జులై 27(వార్తాప్రభ): జిల్లాలోనీ అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం సద్వినియోగం చేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు యమ్.వెంకటేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం పొడిగిస్తూ తాజాగా జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు ఉప సంచాలకులు తెలిపారు. జిల్లాలో అక్రిడిటేషన్లను పొందిన వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రు.1250/- వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా ఆయన తెలిపారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ జిరాక్స్ ప్రతులను మచిలీపట్నంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల సమాచార పౌర సంబంధాల శాఖ, ఉప సంచాలకుల కార్యాలయంలో అందజేయాల్సిందిగా ఆయన తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు ఆరోగ్య పథకం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రు.1,250/-, ప్రభుత్వం వాటా రు.1,250/- ఉందన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.

# వైభవంగా నాగ సత్యమ్మ అమ్మవారికి బోనాలు ఉత్సవం



జగ్గయ్యపేట జులై 28 (వార్తప్రభ) పట్టణ సమీపంలోని వైజాగ్ స్టీల్ ప్లాంట్ మైన్స్ వద్దగల శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి కి స్టీల్ ప్లాంట్ జేఎల్ఎం కాలనీవాసులు అట్టహాసంగా బోనాలను సమర్పించారు. శ్రావణ మాసం మొదటి ఆదివారాన్ని పురస్కరించుకొని జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జేఎల్ఎం అధికారులు ఉద్యోగులు ప్రముఖులు సమీప గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా బోనాలను సమర్పించారు. శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్, సంపత్ జానకి రాము ల ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు పూజలను నిర్వహించారు. అనంతరం జేఎల్ఎం డీజీఎం మైన్స్ మాధవరం ఇంచార్జ్ ,బి యు వి ఎన్ రాజు దంపతులు, పూర్వ ఉద్యోగి జేవిఎస్ డి ప్రసాద్ దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం డప్పు వాద్యాలు అమ్మవారి నామస్మరణల మధ్య బోనాల సమర్పణ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జేఎల్ఎం ఉద్యోగ ప్రముఖులు, అధికారులు, పూర్వ ఉద్యోగులు, జేఎల్ఎం నుంచి బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళ్ళిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారి బోనాల మహోత్సవంలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సమీప గ్రామాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# ముత్యాలమ్మ అమ్మవారికి గాజులతో అలంకరణ

జగ్గయ్యపేట జులై 28 (వార్తప్రభ)పట్టణం మార్కండేయ బజార్ లోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో



అమ్మవారికి గాజులతో సుందరంగా అలంకరించినారు. శ్రావణమాసం మొదటి ఆదివారం కావడంతో భక్తులు విశేషంగా అమ్మవారిని బోనాలు చెల్లించుకుంటూ అమ్మవారిని దర్శించుకుంటున్నారు. మహిళా భక్తులు కొందరికి అమ్మవారి పూనకంతో ఊగిపోయినారు. తీర్థ ప్రసాదాలు దేవాలయం కమిటీ సభ్యులు భక్తులకు అంద చేయుచున్నారు. భక్తులు యావద్మంది తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షములు పొందగలరు అని దేవస్థాన ప్రెసిడెంట్ అప్పన మణికుమార్, వైస్ ప్రెసిడెంట్ నోముల శివకుమార్, సెక్రెటరీ కొత్తా రమేష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కొంకిమళ్ల సురేష్, కోశాధికారి అప్పన వెంకట పిచ్చయ్య మరియు కమిటీ సభ్యులు వెంకట శ్రీరంగం, దేవరశెట్టి నాగ ప్రసాద్, తునికిపాటి నాగ మల్లేశ్వర చారి,ఆరేపల్లి వెంకటేశ్వర్లు ఆలయం వద్ద పర్యవేక్షిస్తూ తెలియజేశారు.

# నగర సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్‌వీలు భాగస్వాములుకండి

## - ప్రత్యేక ప్రణాళికలతో విజయవాడ అభివృద్ధికి కృషిచేస్తున్నాం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జులై 27(వార్తాప్రభ): రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే నగరమైన విజయవాడ సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు (నాన్ రెసిడెంట్ విజయవాడయన్స్) భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎన్ఆర్‌వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులతో విజయవాడ నగర అభివృద్ధి, పీ4 విధానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన విజయవాడకు కొత్త వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా వైబ్రెంట్ విజయవాడకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ ఆలయం, ప్రకృతి సోయగాల కృష్ణానదీతీరం, భవానీ ద్వీపం తదితరాలతో పాటు ఎన్నో చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉన్న విజయవాడ అభివృద్ధికి అందరి సలహాలు సూచనలతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ క్రమంలోనే వివిధ భాగస్వామ్య పక్షాలతో నిరంతరం సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నగరానికి ఓ బ్రాండ్ తీసుకొచ్చేలా కృషిచేస్తున్నామని.. బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్ కోసం ఇప్పటికే ఔత్సాహికుల నుంచి ఎంట్రీలు ఆహ్వానించామన్నారు. నగరం ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు నిలయమని.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్నామని.. ముఖ్యంగా సేవారంగంలో వృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతో నైపుణ్యాల వృద్ధికి, ఉపాధి సృష్టికి, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నామని.. క్లీన్ ఎయిర్ ప్రాజెక్టులను కూడా చేపట్టినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.



**మార్గదర్శులుగా ముందుకు రావాలి:** 2029 నాటికి పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పీ4 విధానాన్ని తెచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందని.. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 3,897 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 30,617 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ముందుకురావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు చేయూతనిచ్చి, పేదరికం నుంచి బయటపడేలా చేస్తారని.. ఎన్ఆర్‌వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ కూడా బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకురావాలని కోరారు. దీనిపై స్పందించిన ఎన్నార్వీలు, అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు తమ జీవితాలకు మార్గం చూపిన విజయవాడ అభివృద్ధితో పాటు పీ4 విధానంలో భాగమవుతామని పేర్కొన్నారు. ఎన్ఆర్‌వీలు పి.సురేష్, వై.మణిధర్, హర్షసాయితో పాటు పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు స్వరూప్, ఎ.ప్రశాంత్ చౌదరి, జీఎస్‌సీ బోస్, సుమబిందు అట్లూరి పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం చేసిన తప్పులను గత ప్రభుత్వం పై వేస్తున్నారు

- సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ లో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది.
- బుడమేరు ఘటన ఓ పీడకల లాగా మిగిలిపోయింది : మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ,జులై 27(వార్తాప్రభ): నగరంలో నిన్న ఒక మంత్రి పర్యటన చేస్తూ...ఈ ప్రభుత్వం చేసిన తప్పులను గత ప్రభుత్వం పై రుద్దటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని మాజీ శాసనసభ్యులు, మాజీ ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు ఎద్దేవా చేశారు. సంవత్సరం కాలం నుంచి ఈ ప్రభుత్వం పారిశుధ్యం పనులు చేయకుండా గత ప్రభుత్వం పై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు సెంట్రల్ నియోజకవర్గం లో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' లో కార్యక్రమంలో భాగంగా 64వ డివిజన్ లో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షతన డివిజన్ కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ- శ్రీ రాముల పర్యవేక్షణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మోసాలను వివరిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ ను వీడియో రూపంలో ప్రదర్శించారు. డివిజన్ నాయకుల సమక్షంలో క్యూఆర్ కోడ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ మల్లాది విష్ణు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్నిసెంట్రల్ నియోజకవర్గం లో 3 క్లస్టర్స్ లో విస్తృతంగా తీసుకెళ్లామన్నారు. ఇప్పుడు అన్ని డివిజన్ స్థాయిలలో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్తున్నామన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు మోసపూరిత వాగ్దానాలు చేసి ఎన్నికలలో గెలిచారని అన్నారు. సంవత్సరం కాలంలో ఎమ్మెల్యేలను, ఎంపీలను, మంత్రులను ప్రజల వద్దకు పంపుతున్నారని వాళ్ళు ఏం చేసారో ప్రజలకు చెప్పే ధైర్యం లేదన్నారు. ఎన్నికల ముందు మీరు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను పథకాలు ఒకటి అమలు చేయలేదని ప్రజల చేత ఓటీపీలు, మిస్డ్ కాల్స్, కరెంటు చార్జీలు, బాండ్స్ చెప్పారని అవన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సంవత్సర కాలంలో సంక్షేమ పథకాలు ఎక్కడ అమలు చేయలేదని, కేవలం ప్రజలను మభ్యపెడతానికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఎద్దేవా చేశారు. అదే జగన్ హయంలో నవరత్నాలు అమలు చేశామని, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశామని చెప్పారు. జగన్ హయంలో 5సంవత్సరాల కాలంలో ప్రజలకు డిబిటి ద్వారా 2లక్షల 70 వేల కోట్ల రూపాయలును సంక్షేమ పథకాల ను అకౌంట్




లో జమ వేశామన్నారు. కానీ ఈ ప్రభుత్వ సంవత్సర కాలంలోనే రెండు లక్షల కోట్ల అప్పు చేసి కేవలం పెన్షన్ లను మాత్రం 4వేలకు పెంచారన్నారు. సంవత్సర కాలంలో 15.61 శాతం అప్పులను అంత వేగంగా పెంచిన ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. కేవలం ఈ డివిజన్లో 15,439 మందికి 51 కోట్ల రూపాయలను సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగించామని తెలిపారు. ఆసరా కు 2వేల మందికి 7కోట్లు ఇచ్చామని అలాగే అమ్మవడికి 1560మందికి 3కోట్ల రూపాయలను, విద్యదీవన ప్రథకం క్రింద 73లక్షలు ఇచ్చామని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం రాబోయే 3సంవత్సరాలలో ఈ ప్రభుత్వం ఈ డివిజన్ లో ఇన్ని కోట్లు ఖర్చు పెట్టగలదా అని ఆయన ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో అన్ని వనరులన్నీ ఒక చోటే ఖర్చు పెట్టే విధంగా ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. జగన్ హయంలోనే అనేక రోడ్లు వేశామని, కండ్రిక లో ఇంత పెద్ద రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో బుడమేరు ఘటన ఒక పీడ కల లాగ మిగిలిపోయిందని, ఈ ప్రభుత్వం లో మొదటి ఫెయిల్ ఏమిటంటే బుడమేరు పొంగటమేనన్నారు. బుడమేరు మునగకముందు అప్రమత్తంగా ఉండాలనీ ఏ ఒక్క నాయకుడు ఒక రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదన్నారు. ఈ సెంట్రల్ లో బుడమేరు మునగటం వలన వేలాది మంది నష్టపోయారని చెప్పారు. బుడమేరుకు వరదలు వచ్చిన సందర్భంలో 500

# వయో వృద్ధులకు గుడ్ న్యూస్.. మల్టీసర్వీస్ డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్, జులై 27(వార్తాప్రభ): తెలంగాణలో రాష్ట్రంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం మల్టీసర్వీస్ డేకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కుటుంబ సభ్యులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ఒంటరి జీవితాన్ని గడుపుతున్నవారి కోసం దాదాపు 37 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. పగటి పూట అంతా వృద్ధులు ఈ కేంద్రాల్లో సేదతీరవచ్చు. అటల్ వయో అభ్యుదయ యోజన నిబంధనల మేరకు ఈ డేకేర్ సెంటర్లు నిర్వహించేందుకు సిద్ధం చేసిన దస్త్రంపై ఇప్పటికే మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసూరి సీతక్క సంతకం చేసిన విషయం తెలిసిందే. వృద్ధుల్లో ఒంటరి భావనను పోగొట్టేందుకు ఈ కేంద్రాలు పనిచేయనున్నాయి. నిర్వహణకు ప్రభుత్వం ఏటా ఏకంగా రూ.4.61 కోట్లు ఖర్చు చేయనుంది. జీవితంలో ఎక్కువ సమయం తల్లిదండ్రులు పిల్లల ఉన్నతికే పాటుపడతారు. ప్రస్తుతం వారు వృద్ధాప్య వయసుకు చేరారు. వీరిలో చాలా మంది పరిస్థితి వృద్ధాప్య దశలో దయనీయంగా మారింది. వృద్ధులను తమ పిల్లలను పట్టించుకోక పోవడంతో తీవ్ర నిరాదరణకు గురవుతున్నారు. ఇది ఆందోళనకర పరిణామంగా తయారైంది. కొందరు ఉద్యోగం, ఉపాధి కోసం విదేశాల్లో ఉంటే ఇక్కడ ఉంటున్న వారి తల్లిదండ్రులకు ఒంటరితనం మాత్రం తప్పడం లేదు. ఇలాంటి వయోవృద్ధుల ఇబ్బందులు దూరం చేయాలన్న లక్ష్యంతో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 33 జిల్లాకు ఒకటి చొప్పున మంజూరు చేస్తున్నట్లు గతంలోనే ప్రకటించింది. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని నిర్వహించనున్న తెలిపారు.

**మహిళా ప్రాంగణంలో :** సంగారెడ్డి జిల్లాకు మంజూరైన వయో వృద్ధుల డే కేర్ సెంటర్‌ను జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇటీవల జిల్లా సంక్షేమ అధికారిణి లలితకుమారి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు వనజారెడ్డి వసతులను పరిశీలించారు. ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తున్న వారికి డే కేర్ సెంటర్‌తో చాలా ప్రశాంతమైన ప్రయోజనం చేకూరనుంది. కొందరు తమ కుమారుల వద్ద ఉంటున్నారు. కుమార్తెలు, అల్లుళ్లు, కుమారులు, కోడళ్లు ఉద్యోగాలకు, వారి పిల్లలు స్కూళ్లకు వెళితే సాయంత్రం వరకు ఇంట్లో ఒంటిరిగా ఉండాల్సిన పరిస్థితి. డే కేర్ సెంటర్‌కు వెళితే అక్కడ సాయంత్రం వరకు కాలక్షేపం చేసేందుకు వీలుగా ఉంటుంది.

**లభించే సౌకర్యాలు ఇవీ :** డే కేర్ సెంటర్?లో చేరాలంటే ముందుగా అక్కడ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డే కేర్?లో చేరేందుకు అర్హత కల్పిస్తారు. సెంటర్‌లో కిచెన్? ఉంటుంది. నమోదైన వారికి ఒక పూట భోజనం కూడా అందించనున్నారు. అటు ఇటు సంచారించడానికి విశాలమైన హాల్ అందుబాటులో ఉంటుంది. క్యారమ్, చెస్ వంటి ఆట వస్తువులను ఏర్పాటు చేస్తారు. ఆధ్మాత్మిక, సాహిత్య, దినపత్రికలు, వార్తాపత్రికలతో కూడిన లైబ్రరీ ఉంటుంది.

**ఆరోగ్యానికీ మొదటి ప్రాధాన్యం :** డే కేర్ సెంటర్‌లో డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటారు. వీరి కోసం ప్రత్యేకంగా ఓ రూం కేటాయిస్తారు. వారానికి రెండుసార్లు వృద్ధులకు హెల్త్ చెకప్స్ చేస్తారు. అవసరమైన వారికి మందులు ఫ్రీగా అందిస్తారు. ఎవరికైనా ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎక్కువగా ఉంటే వెంటనే ఆసుపత్రికి సిఫారసు చేస్తారు. తెలంగాణలోని అనేక వయోజన డే కేర్ సెంటర్లు మరియు వృద్ధాశ్రమాలు వృద్ధులకు సేవలను అందిస్తున్నాయి, కొన్ని ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్ల అవసరాలను తీరుస్తాయి. ఈ సౌకర్యాలు వైద్య సంరక్షణ, వినోద కార్యకలాపాలు మరియు వృద్ధుల శ్రేయస్సును మెరుగుపరచడానికి సామాజిక నిశ్చితార్థం వంటి అనేక రకాల సేవలను అందిస్తాయి.

# సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం



ఉంగుటూరు, జూలై 27: మండలం లో ఆదివారం పొట్టిపాడు గ్రామం లో "సూపరిపాలనలో తొలి అడుగు'' కార్యక్రమం లో భాగంగా 265,266 బూత్ ల లో ఇంటింటిని సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు అలాగే ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులగురించి స్థానిక గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసరి రవి కుమార్ గారు, గ్రామ మాజీ సర్పంచ్ గుండపనేని నాని, యూనిట్ ఇన్చార్జి వేమారెడ్డి శ్రీనివాస్ రావు , ,యూనిట్ కో కన్వీనర్ యలమర్తి నిఖిల్, కడియాల బాబు ,అట్లూరి నాని, కార్యనిర్వహణ కార్యదర్శి కాంద్రు రూబేను తెలుగు యువతవీసం భాను, గణేష్ పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది.

# శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి నోముల వారి బోనాలు సమర్పణ



జగ్గయ్యపేట జులై 28 (వార్తప్రభ)శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి శ్రావణమాస ఉత్సవాల లో భాగంగా ఆదివారం నోముల వారి సమర్పణ జరిగింది. శ్రావణమాసం తొలి ఆదివారం నోముల కుటుంబీకులు బోనాల సమర్పణ ఆనవాయితీగా వస్తుంది. నోముల కుటుంబీకులు తరపున శివ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు, పలువురు నోముల కుటుంబీకులు అమ్మవారికి సమర్పించే బోనాలతో, జలబిందెలతో శోభాయాత్రగా అమ్మవారి దేవస్థానానికి విచ్చేసారు. దేవస్థానం కమిటీ చైర్మన్ అప్పన మణి కుమార్, ఉపాధ్యక్షుడు కొత్త రమేష్ తదితరుల ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలికారు . అనంతరం వారు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

Printer Publisher and owned by **V. Sree Ram Yadav.** Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. **Cell: 9347993188**